


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శనివారం 16-8-2025




# ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- యూరియా నిల్వ చేసుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలి
- యూరియా అందని రైతుల వివరాలు సేకరించి, వారికి అందేలా చర్యలు
- యూరియా విక్రయాల్లో అవకతవకలకు పాల్పడే డీలర్ల పట్ల కఠిన చర్యలు
- యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్


మిగతా 7లో...


## రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం

### ఇద్దరికి గాయాలు



కొడిమ్యాల,ఆగస్ట్ 15,(ప్రజాజ్యోతి): స్కూటీ అదుపుతప్పిన ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందగా,మరో ఇద్దరు గాయపడిన ఘటన శుక్రవారం కొడిమ్యాల మండలంలో చోటుచేసుకుంది.ఎస్సై సందీప్ కథనం ప్రకారం... మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన కుసుమ ఉదయ్ కిరణ్(22),కరీంనగర్ పట్టణానికి చెందిన విశాల్,పెద్దపల్లి జిల్లా నిట్టూరు గ్రామానికి చెందిన వెంకటేష్ లతో కలిసి సుమారుగా రాత్రి 2గంటల ప్రాంతంలో మల్యాల నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న క్రమంలో తుర్కాసినగర్ గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ వద్ద స్కూటీ అదుపు తప్పి కిందపడిపోగా ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే లోపు స్కూటీ నడుపుతున్న ఉదయ్ కిరణ్ అనే వ్యక్తి మరణించడం జరిగిందని,ఈ విషయమై గాయపడిన దిమ్మగల విశాల్ తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# అన్ని రంగాల్లో అభివృద్ధి..



- ప్రతి నియోజక వర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- రైతులకు ఎకరాకు 12 వేలు రైతు భరోసా
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం
- ఆహార భద్రత పేదలకు సన్నబియ్యం
- రాష్ట్ర ఐటి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**కరీంనగర్, ఆగస్టు 15:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను అవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని, అందులో భాగంగానే జిల్లాలో కూడా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తున్నామన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందన్నారు. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామన్నారు. గత ఏడాది ఆగస్టు 15 రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించని విధంగా చరిత్ర సృష్టించామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు వెంటాడుతున్నా. రైతుల విషయంలో రాజీ పడలేదన్నారు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించామన్నారు.


మిగతా 13లో...

## ధర్మారం పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**కోనరావుపేట: ఆగస్టు.15(ప్రజా జ్యోతి):**
మండలంలోని ధర్మారం జిల్లా పరిషత్ పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా ఉపన్యాసాలు నృత్యాలతో ఆకట్టుకున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మురళి నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఆశయాన్ని నిలబెట్టాలని చదువు అనేది చాలా ముఖ్యమైనదని చదువు ఒక్కటే మన జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని పునరుద్ఘాటించారు అలాగే గత సంవత్సరం పదవ తరగతి చదివిన ముగ్గురు విద్యార్థులు జస్వంత్ ఐదు వేలు మనుష మూడు వేలు సందీప్ రెండు వేలు రూపాయల పారితోషకం అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు ఇట్టి సభా వేదికను సుందరంగా తీర్చిదిద్దడంలో కృషిచేసిన ఉపాధ్యాయులైన మధుకర్ చిరంజీవిలను ప్రధానోపాధ్యాయులు శాల్వాతో సన్మానించారు.

## నిరుపేద కుటుంబాల సేవలో



**చొప్పదండి, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన పేరం కిషన్ కీర్తిశేషులయిన తన తల్లిదండ్రులు, సతీమణి జ్ఞాపకార్థం పేద కుటుంబాలను ఆదుకుంటున్నారు.ఇటీవలగ్రామానికి చెందిన ఈర్ల తిరుపతి చిన్న కుమారుడు ఈర్ల సాగర్ అనారోగ్యం వలన హఠత్తుగా మరణించారు. ఈ నిరుపేద కుటుంబానికి శుక్రవారం రు.5000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 22 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, పేరం సురేందర్, అంగన్వాడీ టీచర్ బొడ్డ సరోజన,ఈర్ల కుమార్, ఎద్దు వెంకటేశం, దీకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.**మెరిట్ విద్యార్థులకు బహుమతి ప్రధానం** :రాగంపేట జెడ్ పి హెచ్ ఎస్ పదో తరగతి మెరిట్ విద్యార్థులు ఐదుగురికి పేరం కిషన్ నగదు బహుమతి అందజేశారు. మొదటి ర్యాంకు విద్యార్థి ఎస్. మనీషా కి రు. 3000, బి. స్రవంతి, డి .ప్రభ, జి .నవీన, ఎం. అనూష లకు రు.2000 చొప్పున అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మామిడి లతా రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ గసిగంటి అజిత, అంగన్వాడి టీచర్ బొడ్డ సరోజన, దీకొండ రమేష్, ఎద్దు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ముల్కల స్పందనకు ఐదు వేల 116 అందజేసిన ఉపాధ్యాయుడు మహేందర్

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 15**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి గ్రామంలో గల పాఠశాలలో చదువుతూ 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించి మండల్ టాపర్గా నిలిచిన ముల్కల స్పందనకు 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయుడు మహేందర్ 516 రూపాయలు నగదును అంద చేసి అభినందించారు కష్టించి చదివి ఉత్తమ ఫలితాలు పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ గౌడ్ ఉపాధ్యాయులురాజమౌళి కుమారస్వామి తుకారాం శ్రీనివాసరెడ్డి సెక్రటరీ మహేందర్ రెడ్డిలక్ష్మి మాజీ ఎంపీటీసీ బోలమల్ల కౌసల్య మాజీ సర్పంచి శ్యామ్ ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థికి నగదు ప్రోత్సాహం





**చొప్పదండి, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**
చొప్పదండిప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ చదివి జిల్లాలో మొదటి స్థానం సాధించిన టి. విష్ణువర్ధన్ కు ఆగస్టు 15వ తారీకు జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా పరేడ్ గ్రౌండ్లో మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ పమేలసత్పతి చేతుల మీదుగా పదివేల రూపాయలు చెక్కు అందుకున్నాడు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపిసి గ్రూప్ నందు 979 మార్కులు సాధించి జిల్లాలోనే ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి స్థానంలో నిలిచినందుకుగాను ఈ చెక్కును అందజేశారు.**గీర్వాణి విద్యాలయంలో....**గీర్వాని పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య, ప్రిన్సిపల్ సోప్పరి ప్రతాప్, కోఆర్డినేటర్లు కోడూరు నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **పదవ తరగతి విద్యార్థులకు నగదు బహుమతి.....**ఆర్నకొండ జెడ్పిహెచ్ఎస్ లో పదోతరగతి విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థాయి విద్యార్థులు జ్యోతి, లాస్యలకు రు.2000 రు.1500 చొప్పున ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ దీక్షిత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాల సేవలో



**చొప్పదండి, ఆగస్టు 15(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండలం రాగంపేటకు చెందిన పేరం కిషన్ కీర్తిశేషులయిన తన తల్లిదండ్రులు, సతీమణి జ్ఞాపకార్థం పేద కుటుంబాలను ఆదుకుంటున్నారు.ఇటీవలగ్రామానికి చెందిన ఈర్ల తిరుపతి చిన్న కుమారుడు ఈర్ల సాగర్ అనారోగ్యం వలన హఠత్తుగా మరణించారు. ఈ నిరుపేద కుటుంబానికి శుక్రవారం రు.5000 ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 22 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, పేరం సురేందర్, అంగన్వాడీ టీచర్ బొడ్డ సరోజన,ఈర్ల కుమార్, ఎద్దు వెంకటేశం, దీకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.**మెరిట్ విద్యార్థులకు బహుమతి ప్రధానం** :రాగంపేట జెడ్ పి హెచ్ ఎస్ పదో తరగతి మెరిట్ విద్యార్థులు ఐదుగురికి పేరం కిషన్ నగదు బహుమతి అందజేశారు. మొదటి ర్యాంకు విద్యార్థి ఎస్. మనీషా కి రు. 3000, బి. స్రవంతి, డి .ప్రభ, జి .నవీన, ఎం. అనూష లకు రు.2000 చొప్పున అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మామిడి లతా రాజేశం, సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. శ్రీనివాసరావు, పాఠశాల చైర్మన్ గసిగంటి అజిత, అంగన్వాడి టీచర్ బొడ్డ సరోజన, దీకొండ రమేష్, ఎద్దు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా
## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జెండాను ఆవిష్కరించిన కరీంనగర్ సీపీ గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 15 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అలాగే, కమిషనరేట్ పరిపాలనా కార్యాలయం వద్ద అడిషనల్ డి.సి.పి. వెంకటరమణ జెండా ఆవిష్కరించారు. జాతీయ పతాకాలను ఎగురవేసిన అనంతరం పోలీస్ కమిషనర్,అడిషనల్ డి.సి.పి. గౌరవ వందనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎంతో మంది గొప్ప వ్యక్తులు చేసిన అపారమైన త్యాగాలను ఆయన కొనియాడారు,ఈ రోజు మనం ఆరాధించే స్వేచ్ఛ ,స్వాతంత్ర్యాలు వారిచలవేనన్నారు. ఈ త్యాగాలను ప్రతి ఒక్కరూ నిరంతరం స్ఫూర్తిగా తీసుకుని అచంచలమైన సంకల్పంతో నిబద్ధతతో ముందుకు సాగాలని ఆయన కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ, జాతీయ సమగ్రతను కాపాడటం,అంకితభావంతో ప్రజలకు సేవ



చేయడంలో పోలీసు బలగాల కీలక పాత్రను ఆయన తెలిపారు.పోలీసు అధికారులు సామాజిక సామరస్యం,శాంతి కోసం పాటుపడాలని,సమాజాభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో కరీంనగర్ పోలీసులు ముందంజలో ఉన్నారని సమాజానికి ఆదర్శప్రాయమైన సేవలు అందిస్తున్నారని కమిషనర్ కొనియాడారు. అనంతరం వేడుకల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనరేట్‌లోని పోలీసు ఉన్నతాధికారులు,మినిస్టీరియల్ విభాగం అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా జైలులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**
జిల్లా జైలులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా జడ్జి జె. విజయ దేశి ప్రధాన అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరించి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఖైదీలు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్యం విలువలను వివరించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కె. వేణుగోపాల్, జైలు అధికారులు ఎ. శ్రీనివాస్, బి. రమేష్, ఎల్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ దొంగ అరెస్ట్.. జైలుకు తరలింపు

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 15 ,ప్రజాజ్యోతి:**
గత కొన్ని రోజులుగా ఆలయాల్లో హుండీలు, బైక్‌లను దొంగతనం చేస్తూ పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న ఓ దొంగను శుక్రవారం కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు.రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ తీగలగుట్ట పల్లి గ్రామానికి చెందిన షేక్ సల్మాన్(29),కరీంనగర్ రూరల్ మండలంలో గత కొన్ని నెలలు గా దొంగతనాలకు పాల్పడుతున్నాడు,వేముల సుఖేందర్ రెడ్డి అనే వ్యక్తి తన డిస్కవర్ మోటార్ సైకిల్ ని తన ఇంటి ముందు పార్క్ చేయగా నిందితుడు సల్మాన్ మోటార్ సైకిల్ ని ఎత్తుకెళ్లాడు,అలాగే మండలంలో మొగ్దు%శ్%పూర్ గ్రామ శివారులోని మల్లికార్జున స్వామి,అభయాంజనేయ స్వామి ఆలయాల్లో తాళాలు పగలగొట్టి హుండీలో ఉన్న డబ్బులు దొంగతనం చేసాడు,శుక్రవారం సల్మాన్‌బైక్‌తో వెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని బైక్ ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు15 (ప్రజాజ్యోతి):**



జమ్మికుంట బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొలకాని రాజు బిజెపి పార్టీ ఆఫీసు ముందు జాతీయ పతాకం ఆవిష్కరణ చేసి, నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, రమారెడ్డి, అప్పం మధు, పల్లపు రవి, మోతె స్వామి, బచ్చు శివన్న, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాకేష్ ఠాకూర్, మోడం రాజు, బల్బుకూరి రాజేష్, రాము, ఆకుల పోచయ్య, కొలకాని అరవింద్, యాంసాని సమ్మయ్య, విజిగిరి రవిందర్, తాటికంటి మల్లేష్, నాగపురి విజయ్, మాదరి శంకర్, పాల్గొన్నారు.

## వొడితల ప్రణవ్ జన్మదినం కి రక్తదాన శిబిరం

**రక్తదానం పునర్జన్మకు సంజీవని**

**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్**

**జమ్మికుంట, ఆగస్టు15 (ప్రజాజ్యోతి):**
జమ్మికుంట పట్టణంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ఇంచార్జ్ వొడితల ప్రణవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వినాయక గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుడిగె శ్రీకాంత్ మాట్లాడు తూ... వొడితల ప్రణవ్ హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ప్రజారంజక పథకాలను హుజూరాబాద్ ప్రజలకు అందిస్తున్నటువంటి ప్రణవ్ జన్మదినం ఒక వేడుకగా మాత్రమే కాకుండా, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఒక మహత్తర రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యువజన కాంగ్రెస్ సైనికులుగా గర్వపడుతున్నామని అన్నారు. ప్రాణాన్ని రక్షించేది రక్తదానం అలాంటి ఈ పుణ్యకార్యంలో యువజన కాంగ్రెస్ సైనికులు అందరూ తమ విలువైన సమయం, శక్తి రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని రక్షించే గొప్ప సేవ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మనం రక్తదానం చేస్తున్నామంటే, రేపు అనాధలకో లేదా ఆకస్మాత్తుగా ప్రమాదానికి గురైన వారికో, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికో కొత్త జీవితాన్ని అందించడంలో ఈ రక్తదానం గొప్ప సంజీవని అన్నారు. మానవత్వ ధోరణితో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు రెడ్ క్రాస్ సొసైటీ వారికి వైద్య సిబ్బందికి, రక్తదాతలందరికీ బుడిగె శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా

# ప్రభుత్వ పాలన

**రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్**

**ఎస్సారెస్పీ ఆయకట్టు స్థిరీకరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డిపిఆర్ తయారీకి కృషి**

**ఎస్సీ వర్గీకరణ, బిసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి**

**పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లతో పలు అభివృద్ధి పనులు**

**అమృత 2.0 క్రింద 293 కోట్లతో, ఎస్.టి.పి, పైప్ లైన్ నిర్మాణానికి చర్యలు**

**స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) , ఆగస్టు -15:**
ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు. మహిళల పై భారం పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తుందని, మన పెద్దపల్లి జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 18 వేల 397 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడి పై సరఫరా చేసి సంబంధిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలో 14 కోట్ల 3 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పేర్కొన్నారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తుందని, మన జిల్లాలో విద్యుత్ పంపిణీ సంస్థలకు 85 కోట్ల 24 లక్షల రూపాయలను గృహ జ్యోతి క్రింద చెల్లించి 1,31,966 కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. పేద ప్రజల సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని, మన జిల్లాలో మొదటి విడత కింద ఇప్పటి వరకు 6244 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి 19 కోట్ల 52 లక్షల రూపాయలను నిర్మాణాలు జరుపుకుంటున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేశామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డు లను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 12 వేల 168 కుటుంబాలకు రేషన్ కార్డ్ జారి చేశామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి వానాకాలం పంటకు పెద్దపల్లి జిల్లాలో 1,51,507 మంది రైతుల ఖాతాలలో 161 కోట్ల 2 లక్షల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని ఆయన అన్నారు. యాసంగి సీజన్ లో 62 వేల 621 మంది రైతుల వద్ద నుండి రూ.926 కోట్ల విలువ గల 4 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల లోగా చెల్లింపులు చేసామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను 3158 ఎకరాలలో సాగు చేస్తున్న రైతులకు 4 కోట్ల 70 లక్షల సబ్సిడీ అందించామని అన్నారు.కాకతీయ కాలువ క్రింద ఉన్న 2 లక్షల 30 వేల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల కొత్త ఆయకట్టు సాగు నీరు అందించేందుకు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పత్తిపాక రిజర్వాయర్ ను 3 నుంచి 5 టిఎంసీల సామర్థ్యంతో నిర్మాణానికి డిపిఆర్ తయారు కోసం కోటి 10 లక్షల రూపాయల మంజూరు చేసామని అన్నారు. 13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే రామగుండం ఎత్తిపోతల పథకం పెండింగ్ పంప్లు యుద్ధ ప్రాతిపదికను పూర్తిచేసే నీటి పారుదల శాఖ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. కూనారం ఆర్.ఓ.బిను 119 కోట్లతో నిర్మిస్తున్నామని, గోదావరిఖని జనరల్ ఆసుపత్రి 160 కోట్లతో నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఉపాధి హామీ పనులకు క్రింద ప్రస్తుత సంవత్సరం 44 వేల 986 కుటుంబాలకు 11 లక్షల పని దినాల ఉపాధి కల్పించి 59 కోట్ల 55 లక్షలు ఖర్చు చేశామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద మన జిల్లాలో మహిళా సంఘాల చే 27 స్టిచ్చింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తులను కుట్టిస్తున్నామని , 4 క్యాంటీన్, మొబైల్ ఫిష్ రిటైల్ ఔట్ లెట్ లు ఏర్పాటు చేశామని, రెండు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన వంటి వివిధ కార్యక్రమాల అమలకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 173 కోట్లు ఖర్చు చేస్తూ సిసి రోడ్లు, సిసి డ్రైయిన్లు, బీ.టి రోడ్లు, స్మశాన వాటికలు ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పురపాలక భవనం, డంప్ యార్డ్ వంటి పలు అభివృద్ధి పనులు చేపట్టామని, అమృత పథకం 2.0 క్రింద 293 కోట్ల 84 లక్షలతో ఫీకల్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు నిర్మిస్తున్నామని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి జిల్లాలో 28 వేల 550 మంది రోగులకు 68 కోట్ల 67 లక్షల రూపాయల విలువ గల క్షత్రియ చికిత్సలను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా నిర్వహించాం. 23 కోట్ల 75 లక్షలతో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నందు 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్, 26 కోట్లతో, 51 కోట్లతో పెద్దపల్లిలో 100 పడకల ఆసుపత్రి, 22 కోట్లతో మంథని లో 50 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏ. అన్నయ్య గౌడ్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, డి.వేణు, డి.సి.పి. కరుణాకర్, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీలో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన చిందం నరసయ్య


హౌసింగ్ బోర్డ్ కాలనీ


కిసాన్ నగర్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):** తిమ్మాపూర్ మండలం అలుగునూరు పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయ ధర్మకర్తల సేవా సమితి అధ్యక్షులు చిందం నరసయ్య జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఇట్టి కార్యక్రమంలో సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, ఐతం వెంకన్న , చిందం అంజి , చిందం మహేష్ మృత్యుంజయం , మధు , అనంతరెడ్డి , జాప భూ0రెడ్డి, బొంతల రాణి , శోభ , ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

**కిసాన్ నగర్ కాలనీవాసులు, సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో...**79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కిసాన్ నగర్ లోని స్థానిక రవీంద్ర చారి క్లినిక్( కపిశ్వర మెడికల్ షాప్) దగ్గర ఉదయం కాలనీవాసులు, సీనియర్ సిటిజన్స్ తో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. కాలనీలో ఉన్న సీనియర్ సిటిజన్స్ జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్రం కోసం అమరులైన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు . అనంతరం మిఠాయిలను పంపిణీ చేశారు.

**హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి కార్యాలయంలో..**కరీంనగర్ పట్టణం 7 వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని బిజెపి పార్టీ ఆఫీసులో కాంటెస్టెడ్ కార్పొరేటర్ తోట సాగర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తోట సాగర్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు , పెద్దలు, బీజేపీ నాయకులు రంగనాయకుల శ్రీనివాస్,ఊసుస్కామల్ల సంజీవ్ బాసబత్తుల మహేష్, సాయి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ పథకాల పర్వం

**-మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

**-స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు**



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి) :** "మహాత్మా గాంధీ సారథ్యంలో సాగిన స్వాతంత్ర్య సమర గాథ ప్రపంచానికి ఆదర్శం. అహింసా మార్గంలో స్వాతంత్ర్యం సాధించి, పేదరికం,అసమానతల నిర్మూలనకు ప్రజాస్వామ్య పునాదులు వేసుకున్నాం" అని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుస్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కరీంనగర్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రములో పేర్కొన్నారు.జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు రవాణా సౌకర్యం పొందిన మహిళల సంఖ్య 4.97 కోట్లు దాటిందని, 208 కోట్లకు పైగా లబ్ధి చేకూరిందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీ కింద 6.33 లక్షల సిలిండర్లను రూ.500కే అందించగా, గృహజ్యోతి పథకం ద్వారా 1.58 లక్షల సేవలకు జీరో బిల్లులు జారీ చేశామన్నారు.వ్యవసాయరంగంలో 622 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద 206 కోట్ల పెట్టుబడి సాయం, 23 కోట్ల రైతు బీమా సహాయం అందించామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు కింద 11,575 ఇళ్లకు మంజూరు జరిగి, 5,672 ఇళ్ల నిర్మాణంప్రారంభమైందన్నారు.వైద్యారోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షలకు పెంచి, జిల్లాలో 36.60 కోట్ల విలువైన ఉచిత శస్త్రచికిత్సలు జరిగాయన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 1.97 లక్షల మహిళలు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు.పౌరసరఫరాల శాఖలో రబీ సీజన్‌లో 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, రైతులకు రూ.720 కోట్ల చెల్లింపులు జరిగాయని తెలిపారు. కొత్తగా 37,028 రేషన్ కార్డులు మంజూరు చేశామని చెప్పారు.విద్యారంగంలో వినూత్న కార్యక్రమాల ద్వారా 97.90% ఉత్తీర్ణత రేటు సాధించామని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.గ్రామీణాభివృద్ధిలో ఉపాధి హామీ పథకం ద్వారా 15.40 లక్షల పని దినాలు కల్పించామని, చేయూత పింఛన్ పథకం కింద 1.36 లక్షల మందికి లబ్ధి అందుతున్నదని తెలిపారు.పరిశ్రమలులో 42 కొత్త యూనిట్లు, మత్స్యరంగంలో 5.60 కోట్లతో ముర్రెల్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు జరుగుతోందని చెప్పారు.రాష్ట్రాభివృద్ధి పట్ల సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం కీలకమని, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థలతో పాటు ప్రతి పౌరుడికి కృతజ్ఞతలు తెలిపారు."జిల్లా సర్వతోముఖాభివృద్ధే నా లక్ష్యం. జైహింద్" అని మంత్రి శ్రీధర్‌బాబు ముగించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సూడ చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,కలెక్టర్ పమేలా సత్పతి,పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం,పోలీస్ అధికారులు,పోలీస్ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాధవ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి):**మాధవ సేవా సమితి, కరినగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని కేశవ నిలయం వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాధవ సేవా సమితి అధ్యక్షులు సిఏ డి. నిరంజనాచారి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎంతోమంది తమ జీవితాల త్యాగఫలం వల్ల స్వాతంత్రం సిద్ధించిందన్నారు. 1947 ఆగస్టు 14 కు ఆగస్టు 15 మధ్య జరిగిన అకృత్యాలు, ఒక మతంపరంగా వేరుగా దేశం విడిపోయినందున హిందూ కుటుంబాలకు జరిగిన నష్టం వర్ణించరానిదన్నారు. అలాగే ఈ ప్రోగ్రాం కు వక్తగా పాల్గొన్న ఆదరణీయ విభాగ ప్రచారక్ భానుచందర్ మాట్లాడుతూ భారతీయ జీవన విధానం, జీవనశైలి, భారతీయ సంస్కృతి, కట్టుబొట్టు, భాష, భూషణము, సమరసత, స్వదేశీ మొదలగు అంశాల విశ్లేషణ చేస్తూ ఐదు సంవత్సరముల పిల్లవాడి, తండ్రి ఒక స్వామీజీ వద్ద జరిగిన సంభాషణము కళ్ళకు కట్టినట్లుగా వివరించారు. మన పిల్లలకు ధర్మాన్ని బోధించడమే కాకుండా అందులో ఎలా జీవించాలనే విషయాన్ని చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాననీయ నగర సంఘచాలక్ శ్రీనివాస్ రెడ్డి , మాధవ సేవా సమితి అధ్యక్షులు శ్రీసిఏ డి.నిరంజనాచారి , ప్రధాన కార్యదర్శి కామారపు ప్రసాద్ , సంయుక్త కార్యదర్శి నగునూరి చంద్రశేఖర్ ,కొల్లురి సదాశివరెడ్డి మరియు సంఘ జేష్ఠ స్కార్యకర్తలు, స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.




# ఇండియన్ సైన్ లాంగ్వేజ్ లో జాతీయ గీతం ఆలపించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్



**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కరీంనగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ బధిర విద్యార్థులతో కలిసి ఇండియన్ సైన్ లాంగ్వేజీలో జాతీయ గీతాన్ని ఆలపించారు.దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు కరీంనగర్ జిల్లాలోని అధికారులకు ఇండియన్ సైన్ లాంగ్వేజీ బేసిక్స్ పై కలెక్టర్ పమేలా సత్పతి శిక్షణ ఇప్పించారు. ఏడు రోజులపాటు ఇచ్చిన ఈ శిక్షణ లో అధికారులు సైన్ లాంగ్వేజిలో బేసిక్స్ నేర్చుకున్నారు. తద్వారా బధిరుల విన్నపాలు సులభంగా అర్థం చేసుకొని వారి సమస్య పరిష్కరించాలన్నది ఈ శిక్షణ ఉద్దేశం.ఇందులో భాగంగా కరీంనగర్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అధికారులు, బధిరులు ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో కలిసి సైన్ లాంగ్వేజి లో జాతీయగీతం ఆలపించారు.

## తహసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తంగళ్ళపల్లి, ఆగస్టు 15:( ప్రజా జ్యోతి):** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన తహసిల్దార్ జయంత్ కుమార్. ఈ సందర్భంగా మండల ప్రజలకు ,రైతులకు అలాగే అధికారులకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. వీరి వెంట మండల రెవెన్యూ అధికారి దినేష్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో పెళ్లి సంబంధాల నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలి

### మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ స్టేట్ చైర్మన్ రాదండి వెంకటేష్

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 15, (ప్రజాజ్యోతి) :**



తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ పతాక ఆవిష్కరణతో పాటు జిల్లా సర్వసభ్య సమావేశం ఘనంగా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర చైర్మన్ రాదండి వెంకటేష్ అధ్యక్షత వహించగా, రాష్ట్ర నాయకులు, జిల్లా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశంలో పెళ్లి జరిగిన తర్వాత మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులకు ఇవ్వవలసిన ప్రతిఫలం విషయంలో ఎదురవుతున్న ఇబ్బందులు ప్రధాన అంశంగా చర్చకు వచ్చాయి.చాలా సందర్భాలలో వధూవరుల తల్లిదండ్రులు ముందస్తుగా ఒప్పుకున్న చెల్లింపులు చేయకపోవడం వల్ల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ రాదండి వెంకటేష్ మాట్లాడుతూ, “వివాహం కుదిరిన తరువాత నిశ్చితార్థం రోజున ఇవ్వాల్సిన ప్రతిఫలాన్ని ముందుగానే హామీ పత్రంలో రాసుకోవాలి. నోటి మాటలపై నమ్మకం పెట్టుకుని తర్వాత మోసపోవద్దు” అని సభ్యులకు సూచించారు. అలాగే, రిజిస్ట్రేషన్ సమయంలోనే ఫీజు తీసుకుని, వధూవరుల పూర్తి వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని అన్నారు.మ్యారేజ్ బ్యూరో నిర్వాహకులందరికీ ఇన్సూరెన్స్, ఐడి కార్డులు అందించే ప్రతిపాదన ఈ సమావేశంలో ఆమోదించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కనపర్తి మురళి, సిద్ది మహేష్ కుమార్, కారంగుల చంద్రశేఖర్ రెడ్డి, జక్కని మచ్చయ్య, కంకణాల శ్రీనివాసరెడ్డి, గంద్ర నర్సింగరావు, తోట సత్యనారాయణ, తౌటు శ్రీనివాస్, గూడ సుధీర్ రెడ్డి, ఐలి లింగమూర్తి పటేల్, బొడ్ల మారుతి, మాడిశెట్టి శ్రీనివాస్, మెరుగు రవి యాదవ్, దేశాన్ని వీరేశం, కర్ణకంటి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు. మహిళా సభ్యులు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రక్తదాన శిబిరం




**జమ్మికుంట,ఆగస్టు 15 ( ప్రజాజ్యోతి ):** ఆపదలో ఉన్నవారికి తమ వంతు సహాయ సహకారాలు అందజేయడంలో యువత ముందుండాలని ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మాట్ల రాకేష్ అన్నారు. జమ్మికుంట మండలం మడిపల్లి ఐకాన్ యూత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా దేశ నాయకులను స్మరించుకుంటూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.. 17 మంది సభ్యులు రక్తదానం చేశారు. ఐకాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తం ఇవ్వడానికి తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, భవిష్యత్ లో అనేక సామాజిక కార్యక్రమాలు చేపడతామని అన్నారు..

## ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితమే దేశానికి స్వతంత్రం

**-స్వతంత్ర దేశంలో అందరూ సోదరభావంతో మెలగాలి**

**-రాజ్యాంగం కల్పించిన హక్కులు అందరూ ఉపయోగించుకొని అన్ని రంగాల్లో ఎదగాలి**

**-సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్**



**ఎన్ టి పి సి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు 15:** ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర దేశంలో దేశ ప్రజలందరూ సోదరభావంతో మెలుగుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను, రిజర్వేషన్లను ఉపయోగించుకొని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ఎదగాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఎన్ టి పి సి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ ఇందిరమ్మ కాలనీలోని అంబేద్కర్ భవన నిర్మాణ స్థలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ హాజరై భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కబంధహస్తాల్లో 200 సంవత్సరాల పైగా బానిసత్వంలో మగ్గిపోతున్న భారతదేశానికి స్వాతంత్రం కావాలని ఎందరో త్యాగమూర్తులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్యాగాలు చేయడం ద్వారానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి ఒక్కరికి జోహార్లు నివాళులు అర్పించారు. స్వతంత్ర దేశంలో అందరూ సమానత్వంతో జీవించాలని సర్వసత్తాక, సార్వభౌమ సామ్యవాద, ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి అందించారని తెలిపారు. ప్రజలందరూ రాజ్యాంగం లోని హక్కులని రిజర్వేషన్లని ఉపయోగించుకొని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టర్ అంబేద్కర్ చూపిన పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో ప్రతి ఒక్కరు పేదవారి కోసం తమ సమయాన్ని, సంపదను, జ్ఞానాన్ని అందించాలన్నారు. అంతేకాకుండా బాధ్యత గల పౌరులుగా దేశం కోసం, సమాజం కోసం పని చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలుదాసరి కళ్యాణ్, ఐఎఫ్టియు నాయకులు కుమ్మరి మల్లేష్సమతా సైనిక దళ్ నాయకులు చీమల ఆనంద్, గూడూరు లవన్ కుమార్, దుర్గం వెంకట నరసయ్య, నేతకాని సంఘం నాయకులు చందనగిరి తిరుపతి, జాడి బాలయ్య, సెగ్గం రాజయ్య, స్థానిక పెద్దలు కిస్తయ్య, శ్రీనివాస్, రహీం , వెంకన్న, మెకానిక్ శ్రీనివాస్, మహిళలు నాయకపు రాణి, బండి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

**తల్లిదండ్రుల ఆశయాలను కాపాడే దిశగా అడుగులు వేయాలి: జలగం ప్రవీణ్**



**తంగళ్ళపల్లి, ఆగస్టు 15:(ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఎ ఎం సి వైస్ చైర్మన్ నేరల్ల నర్సింగ%శీ% గౌడ్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జలగం ప్రవీణ్ మాట్లాడుతూ ఈ తంగళ్ళపల్లి పాఠశాల జిల్లాలోనే ప్రత్యేక స్థానం ప్రత్యేక హోదా ఉన్నదని చెప్పడానికి నేను చాలా గర్వపడుతున్న అన్నారు. నేను కూడా ఇదే పాఠశాలలో చదువుకున్న వ్యక్తిగా ఎన్నో నేర్చుకున్న అన్నారు, గతంలో ఇక్కడ వసతులు బాగా ఉండి విద్య వ్యవస్థ చాలా పటిష్టంగా ఉండేదన్నారు, విద్యార్థులు కూడా పోటీ తత్వంతో చదువుతూ కనబడిన సందర్భం ఉండేదన్నారు, కానీ గత మూడు, నాలుగు సంవత్సరాల నుండి వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఖజానా లో డబ్బులు లేనందున ఏదైతే మధ్యలో ఆగిపోయిన బిల్డింగ్ మీకు అందించలేకపోతున్నామని చాలా బాధగా ఉందన్నారు, ఈ బిల్డింగ్ గురించి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దృష్టికి తీసుకువెళ్లి త్వరలో అయ్యేలా చూస్తామని ఈ వేదిక ద్వారా మీకు మాట ఇస్తున్న అన్నారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి గ్రామ గ్రామాన జరుపుకునే ఒక పండగ అన్నారు, ఈ స్వాతంత్ర్య దినోత్సవనికి ప్రతి ఒక్కరి జీవితంలో ఒక పేజీ ఉంటుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి గురువుల ఆశయాలను అలాగే మీ తల్లిదండ్రుల యొక్క ఆశయాలను కాపాడే దిశగా అడుగులు వేస్తూ మీరు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని , మీకు ఇక్కడ చక్కని విద్యను అందించడానికి మంచి గురువులు ఉన్నారన్నారు, స్థానిక నాయకులు పాఠశాలకు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న వాళ్ళు ఇప్పుడు మంచి మంచి హోదాల్లో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి,రాపెల్లి ఆనందం,హెచ్ ఎం చిలుముల శంకర్ స్వామి,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట,ఆగస్టు15 (ప్రజాజ్యోతి ):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జమ్మికుంట లోని కార్యాలయం నందు 79వ స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, సౌడమల్ల యోహాన్, ఏ బూసి సంపత్, లు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారతీయ పౌరులందరూ ఏకమై, ఎందరో ప్రాణాలు త్యాగం చేయడం వల్లనే భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని, స్వతంత్ర సమరయోధుల ప్రాణ త్యాగాల ఫలితమే మన భారతదేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి సంతోష్, జిల్లా నాయకులు భానుచందర్, ఎండి ఖాజా ఖాన్, దొడ్డే రాజేంద్రప్రసాద్, నియోజకవర్గ కమిటీ కోశాధికారి. దయ్యాల సుధాకర్, వల్పిరెడ్డి శ్రీనివాస్,



తోడేటి. ఎల్ల స్వామి, కొలుగురి నరేష్, కొండ విజయ్, అంబాల రాజు, అంబాల శ్రీరామ్, రచ్చ రవి కృష్ణ, నాగపురిరాజు, పెద్ది సంతోష్, అంబటి. శ్రీకాంత్, నవీన్, ప్రముఖ వ్యాపారవేత్త అయితే మోహన్, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు - 15 (ప్రజా జ్యోతి):** దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

**లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ**

జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# నిబంధనల ప్రకారం జాతీయ పతాకావిష్కరణ :డిపిఆర్ఓ వి. శ్రీధర్

**జిల్లా కలెక్టర్ పట్ల అసభ్యకరంగా వాట్సాప్ మెసెజ్ చేసే వారి పై కఠిన చర్యలు**

**రాజన్న సిరిసిల్ల, ఆగస్టు- 15(ప్రజా జ్యోతి):** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ నిబంధనలో ప్రకారం జాతీయ పతాకావిష్కరణ చేశారని ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడలేదని జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి వి. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

షూ వేసుకుని జాతీయ జెండా ఆవిష్కరించడం వల్ల జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ అవమానిస్తున్నట్లు ఆరోపిస్తూ, కలెక్టర్ పట్ల అమర్యాదగా అసభ్య పదజాలంతో తంగళ్ళపల్లి వార్తలు, ముచ్చర్ల స్నేహితులు, తదితర ముదలగు వాట్సప్ గ్రూప్ లలో తప్పుడు సందేశం పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , పోలీసు కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు.ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002 ప్రకారం జాతీయ పతాకావిష్కరణ చేసే సమయంలో వేసుకోవడం నిషేధమని ప్రత్యేకంగా ఎక్కడ రాయలేదని, ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు న్యాయమూర్తులు అందరూ ప్రోటోకాల్ ప్రకారం జెండా వందనం చేస్తారని, కావాలని రాజకీయ దురుద్దేశంతో కొంతమంది జిల్లాలో జిల్లా కలెక్టర్ పై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.చట్టబద్ధ నిబంధన కాదని తెలిపారు. కలెక్టర్ పట్ల తప్పుడు ఆరోపణలు చేస్తూ, అసభ్యంగా మెసేజ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని డి.పి.ఆర్.ఓ ఈ ప్రకటనలో హెచ్చరించారు.

## నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఇల్లందకుంట,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకం సంఘం మండల అధ్యక్షులు విజయ గిరి మహేష్ ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ఇంగిలి




రామారావు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి, దేవస్థాన కమిటీ ధర్మకర్త కురిమిండ్ల చిరంజీవి నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి జంపాల రితీష్, రాజు, మహేందర్, రమేష్, భాస్కర్, ప్రశాంత్ అన్ని గ్రామాల నాయీబ్రాహ్మణుల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొనరావుపేట పోలీస్ స్టేషన్లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**కోనరావుపేట: ఆగస్టు.15(ప్రజా జ్యోతి)** కొనరావుపేట పోలీస్ స్టేషన్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్టేషన్ హౌస్ అధికారి కె ప్రశాంత్ రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బంది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం కృషిచేసిన ఎంతోమంది మహనీయ సేవలను గుర్తు చేశారు మహాత్ములు కలలు కన్నా ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు దేశం అభివృద్ధి పథంలో పయనించాలంటే అందుకు శాంతిభద్రతలదే మొదటి ప్రాధాన్యత అని ఇందుకోసం పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సంసిద్ధతో పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమం తదుపరి జిల్లా పోలీస్ కార్యాలయంలో కలెక్టర్ మరియు ఎస్పీ నేతృత్వంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్సై కె ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు శాంతి భద్రతల పర్యవేక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనపరచినందుకు ఎస్సైకె ప్రశాంత్ రెడ్డి మరియు విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కానిస్టేబుల్ జగన్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 15, ప్రజాజ్యోతి:**




ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు,ఈ సందర్భంగా రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన కొత్తూరి మధుకర్(28),పప్పు హరీష్(27)లు గొల్లపల్లి గ్రామా శివారు లోని వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు, వీరిద్దరితోపాటు యజమాని కుర్ర రాజేశం పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకున్న.. శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం

**జమ్మికుంట,ఆగస్టు15 (ప్రజాజ్యోతి):**



ఉద్యోగి తన వృత్తిని నిష్పక్షపాతంగా నిబద్ధతతో నిర్వర్తిస్తుంటారు.. చాలా తక్కువ మంది వృత్తిని ఇష్టంగా కష్టించి పని చేస్తుంటారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శానిటరీ ఇన్స్పెక్టర్ బోల్ల సదానందం మున్సిపాలిటీ పరిధిలో ఉత్తమ సేవలు అందించి చెత్తను చెత్తగా కాకుండా, కార్మికులతో కలిసి మున్సిపాలిటీని ముందు వరుసలో ఉంచుతూ, క్లీన్ అండ్ గ్రీన్ ఉంచడంలో ఇష్టంగా కష్టించి పని చేస్తున్న సదానందకు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని శుక్రవారం అందుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులు ఎల్లప్పుడూ వృత్తిని కన్న తల్లిలా భావించి నిర్వర్తిస్తారని, అందులో ఒకరికి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు అందుకోవడం గర్వకారణం అన్నారు. సదానందం పారిశుద్యమే కాకుండా ఇంటి పన్ను వసూళ్లలో మొదటి వరుసలో నిలవడానికి కృషి చేసినట్లు ఆయన తెలిపారు. సదానందం ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస అందుకోవడం పట్ల మున్సిపల్ అధికారులు, ఉద్యోగులు, పరిశుద్య కార్మికులు పలువురు ప్రశంసలు తెలిపారు..

## విజన్ హై స్కూల్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ఆగస్టు 15 ,ప్రజాజ్యోతి:**




స్థానిక విజన్ హై స్కూల్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు విద్యార్థిని ,విద్యార్థులు దేశ భక్తి చాటుకునే విధంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ,తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సందవేణి వెంకట్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జమ్మికుంట, ఆగస్టు15 ( ప్రజాజ్యోతి):**




జమ్మికుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ చౌక్ లో గల వాసవి క్లబ్ అధ్యక్షుడు అయితు రమేష్ షాపు వద్ద జెండా పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు అయితు రమేష్ ప్రధాన కార్యదర్శి గుడివాడ వెంకట సతీష్ కోశాధికారి రేణికుంట రాజు, ఆర్ సి అయిత రమాదేవి, జిల్లా ఆఫీసర్స్ గంప సురేందర్, యంసాని రమేష్, రావికంటి మధుబాబు, రావి కంటి నీలకంఠం, గందె ప్రవీణ్ కుమార్, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు తంగళ్ళపల్లి శ్యామ్ కిషోర్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

## పదో తరగతి టాపర్ తలకోటి శివానికి 5000 వేలు ఆర్థిక సహాయం

**మాజీ ఎంపీటీసీ గూడెం జనార్ధన్ రెడ్డి**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 15**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన తలకోటి శివాని మీర్జంపేట్ హైస్కూల్లో పదో తరగతి చదువుతుంది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎంపీటీసీ గూడెం జనార్దన్ రెడ్డి 5000 వేలు ప్రోత్సాహ బహుమతిగా అందజేసి అభినందించారు తన చదువుకు తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మూల వెంకటేష్ తిప్పని కుమార్ పంజాల సతీష్ సిరికొండ దుర్గయ్య ప్రధానోపాధ్యాయురాలు ఏ మాధవి ఉపాధ్యాయులు కే కరుణాకర్ జి రవి ఈఎన్ సునీత చక్రవర్తి కే పద్మ ఆర్ శ్రీలత ఈ లక్ష్మం పతి విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఆపరేషన్ సింధూరుతో దేశ్రపజల్లో ఐఖ్యత ప్రజ్వరిల్లింది

**- బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి..**

**పెద్దపల్లి జిల్లాప్రతినిధి, (ప్రజా జ్యోతి)**



ఆగస్టు15: దేశంలో విచ్ఛిన్నకర శక్తుల ఆటలు కొనసా గనివ్వబోమని, కూకటివేళ్ళతో వాటిని పెకిలించివేసే పనిలో ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోందని పెద్దపల్లి బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో శుక్రవారం జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డితో కలిసి గుజ్జుల మాట్లాడుతూ, ఆపరేషన్ సింధూరుతో దేశప్రజల్లో ఐఖ్యత ప్రజ్వరిల్లిందని, దేశమంతా ఏకతాటిపై నిలుచొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా గళమెత్తడం మంచి పరిణామమన్నారు. ప్రజల్లో నెలకొన్న ఐఖ్యతను దెబ్బతీసేందుకు కొన్ని రాజకీయ పార్టీలు చేస్తున్న కుట్రలను ఛేదిస్తామని స్పష్టం చేశారు. ఆపరేషను సింధూరులో ప్రాణాలకు తెగించి యుద్ధంలో పాల్గొన్న సైనికులను రాష్ట్రపతి చేతుల మీదుగా అభినందించడం సంతోషకరమన్నారు. ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ కేవలం బిజెపితోనే సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు . ఈ వేడుకల్లో బిజెపి నాయకులు నల్లా మనోహర్ రెడ్డి, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జంగా చక్రధరరెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, అక్కెపల్లి క్రాంతికుమార్, మౌటం నర్సింగం, ఎండి ఫహీం, సిలివేరు ఓదెలు, భూషనవేణి శ్రీనివాస్ గౌడ్, మెలుగూరి రాజవీరు, కుక్క వంశీక్రిష్ణ, రేవెల్లి సందీప్, కాసనగొట్టు విజయ్, ముస్త్యాల సంతోష్, రామగిరి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కోనరావుపేట: ఆగస్టు.15(ప్రజాజ్యోతి)**



వ్యవసాయ మార్కెట్ కమిటీ కొనరావు పేట నిజామాబాద్ గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ డైరెక్టర్లు ముత్యాల శ్రీనివాసరెడ్డి వెంగలి వెంకన్న అజీమ్ పాషా ఉప్పుల రాజు భాషెట్టి నాగరాజు మాజీ ఎంపీటీసీ రాజయ్య లంబరాజు రైతులు పాల్గొన్నారు.

# ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**యూరియా నిల్వ చేసుకోకుండా తగు జాగ్రత్తలు పాటించాలి**

**యూరియా అందని రైతుల వివరాలు సేకరించి, వారికి అందేలా చర్యలు**

**యూరియా విక్రయాల్లో అవకతవకలకు పాల్పడే డీలర్ల పట్ల కఠిన చర్యలు**

**యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఆగస్టు -15:** ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షరివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని, ఈ అంశాన్ని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఎట్టి పరిస్థితుల్లో యూరియాను ముందస్తుగా కొనుగోలు చేసే నిల్వ చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో యూరియా నిలువలు బాగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల పర్యటన సందర్భంగా రైతులకు తెలియజేయాలని, రైతులు భయభ్రాంతులకు గురై పెద్ద ఎత్తున బస్తాలు కొనకుండా రైతులను చైతన్య పర్చాలని అన్నారు. గ్రామాలలో ఒకే వ్యక్తి తరచుగా యూరియా కొనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి యూరియా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొంతమంది ఎరువుల డీలర్లు వారి బంధుమిత్రులకు యూరియాను ఎక్కువ మొత్తంలో అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, యూరియా విక్రయాలలో అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మంథని వ్యవసాయ అధికారి బి.అంజని, ఏడీఏ కాంతారావు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రామగుండము కమిషనరేట్ ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీపీ**

**స్వాతంత్య్ర సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని అందించాలి**

**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన సిపి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి), ఆగస్టు 15:** రామగుండం కమిషనర్ కార్యాలయంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా ., స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని పతాకానికి అందిస్తూ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ.. రామగుండము కమిషనరేట్ ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మరియు భారతదేశ మంతటా ఈరోజు ఆనందంగా జరుపుకుంటున్న స్వాతంత్య్ర దినోత్సవానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని బారత దేశపు ప్రజలకు ఒక అందమైన ప్రశాంతమైన జీవితాన్ని ఇవ్వడానికి ఎంతో మంది త్యాగధనుల పుణ్యఫలం స్వాతంత్య్ర సమరయోధుల ప్రాణత్యాగం వలన స్వాతంత్య్ర సిద్ధించిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించి చూపించాలన్నారు. స్వాతంత్య్ర వచ్చిన తర్వాత సుపరిపాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, సర్వస్వం అర్పించి మనకు స్వేచ్చను కల్పించిన త్యాగధనులకు మనస్ఫూర్తిగా అంజలి ఘటిస్తూ దేశానికి అంకితం కావడంలోనే ప్రతి మనిషికి సార్థకత లభిస్తుందని అన్నారు. పోలీసు అధికారులుగా మనమంతా జాతి సమగ్రతకై, శాంతి సమాజ స్థాపనకై తద్వారా ప్రజల అభివృద్ధికి బాటలు వేసేందుకు దృఢనిశ్చయంతో పని చేయాలని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం గడిపే విధంగా చూస్తాం అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రసంశ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమం లో గోదావరి ఖని ఏసీపీ రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్ , ఎ ఓ శ్రీనివాస్, సీఐ లు, ఎస్ఐ లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, వామన మూర్తి, సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి సందీప్ సంధ్య, సిసి హరీష్ వివిధ వింగ్స్ , సిపిఓ, ఎ ఆర్ స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ వెంకటేష్‌కు ప్రశంస పత్రం అందజేత

**జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 15



కాల్వ శ్రీరాంపూర్ మండల ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ కు 79 వ స్వతంత్ర వేడుకలు సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఐ విధుల్లో బాధ్యతగా పనిచేసి నందుకుగాను కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష తో పాటు ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రామారావు ఠాగూర్ బకార్ సింగ్ చేతుల మీదుగా శుక్రవారం రోజున ప్రశంస పత్రం అందజేసి అభినందించారు వారికి ఎస్ఐ కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

**ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటాలి..**

**నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు..**

**మౌళిక వసతుల కల్పనలో పెద్దపీట...**

**సబ్బితం జలపాతం అభివృద్ధి కోసం ?6.కోట్ల రూపాయలు మంజూరు త్వరలో పనులు ప్రారంభం...**

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), ఆగస్టు 15:** పెద్దపల్లి మండలం సబ్బితంలో గ్రామంలో శుక్రవారం రోజున ఫారెస్ట్ అధికారుల నివాస గృహ సముదాయాన్ని ? 55 లక్షల రూపాయల నిధులతో ఫారెస్ట్ అధికారులు,నాయకులతో కలిసి ప్రారంభించిన తదుపరి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ అందించి ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోశారు అలాగే ? 32 లక్షల రూపాయల నిధులతో గ్రామంలో పలు సీసీ రోడ్లు అభివృద్ధి పనులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.ముందుగా వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ...ప్రతీ ఇంటిలో మొక్కలు నాటాలని, ఖాళీ ప్రదేశాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరుపేదలకు గూడు కల్పించేందుకే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని పనులు సకాలంలో ప్రారంభించి పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. పేదల కళ్ళలో ఆనందం చూసేందుకు రేవంత్ సర్కార్ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. గ్రామాల్లో మౌళిక వసతులు మెరుగు పరచడానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. సబ్బితం జలపాతం అభివృద్ధికి రూ. 6కోట్లు నిధులు మంజూరు చేయించానని, రోడ్డు కోసం కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే విజయరమణ రావును నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, డిఫ్ఓ శివయ్య,మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, ప్రకాష్ రావు, ఎంపిడిఓ శ్రీనివాస్, అటవీ క్షేత్రాధికారి సతీష్ కుమార్, కల్వచర్ల సెక్షన్ అధికారి అమీరుద్దీన్, సబ్బితం జోన్ బీట్ అధికారి మాధురి, గ్రామ ప్రత్యేకాధికారి రాజ్యలక్ష్మి, పంచాయితీ కార్యదర్శి అఫ్జల్, నాయకులు నూగిల్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్,బండారి రాంమూర్తి, సందనవేన రాజేందర్, కలబోయిన మహేందర్,ఆడెపు వెంకటేష్, గంట రమేష్, చందా శంకర్, నూనె రమేష్,గుమ్మడి ప్రసాద్, కందుల అశోక్,గుర్రాల రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం క్షీణించిన భర్తని పోషించలేక వివాహిత ఆత్మహత్య

**ధర్మపురి, ఆగస్ట్15,ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా ధర్మపురి గ్రామానికి చెందిన జువ్వాడి పద్మకు బాపు అనే వ్యక్తితో వివాహం జరిగింది. చాలా సంవత్సరాల నుంచి బాపు కి కండ్లు కనిపించక ఎటువంటి పని చేయకుండా ఇంట్లోనేఉంటున్నాడు. అప్పటినుంచి అతడి భార్య పద్మ చిన్నచిన్న వ్యాపారం చేసుకుంటూ తననితనభర్తనిపోషించుకు ంటుందికానీ గత కొన్ని రోజుల నుండి బాపు ఆరోగ్యం తీవ్రంగా



క్షీణించడంతో మంచానికే పరిమితం అయ్యాడు. అలాంటి భర్తని పోషించలేక తీవ్రమైన మనస్థాపానికి గురై శుక్రవారంరోజు న 2025 ఆగస్ట్15 నాడు ధర్మపురిలోని గోదావరిలోకి వెళ్లి దూకి ఆత్మహత్య చేసుకుంది. పద్మ మేనల్లుడు అయిన నరేంద్రుల నాగరాజు ధర్మపురి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వడంతో ఉదయకుమార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ధర్మపురి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము అని తెలిపారు

## ఫ్యాక్స్ చైర్మన్ ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే సత్యం



**కొడిమ్యాల,ఆగస్ట్ 15,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామంలో ఈ నెల7న జరిగిన కాంగ్రెస్ నాయకుడు ఫ్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగ రావు తల్లి హత్య సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.కాగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని మంత్రి శ్రీధర్ బాబు,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లు పరామర్శించారు.ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హత్య జరిగిన తీరుపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరేపెల్లి మోహన్,ఏయంసి వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి,ఏయంసి డైరెక్టర్ బర్ల లింగయ్య,నాయకులు గాజుల అజయ్,చిర్ర చింటు,అంతడుపుల జలెందర్, నారాయణ గౌడ్,ముత్యం శంకర్,గాజుల శంకర్,తాళ్లపెల్లి అంజయ్య,మహిపాల్ రెడ్డి,పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ ఘనోత్సవం దేశభక్తి భావం ప్రభావం చూపిన వేడుక

**గొల్లపల్లి, ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి)**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో 2025 ఆగస్ట్ 15, శుక్రవారం రోజున 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో గౌడ సంఘం అధ్యక్షులు గుండ గంగాధర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించారు. ఆయన మాట్లాడుతూ నేటి తరాల బాధ్యతపై ప్రతి ఒక్కరు దేశభక్తితో ముందుకు సాగడం ముఖ్యమని, దేశాభిమానం, సమాజ సేవ మరియు సాంప్రదాయ పరంపరలను పునరుజ్జీవితం చేయడంలో యువత ముఖ్య పాత్ర పోషించగలమని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గుండ సాయిలు గౌడ్, గుండ లక్ష్మిరాజాం గౌడ్, పల్లె యాదగిరి గౌడ్, కొండ రాంచంద్రం గౌడ్, ముద్దం లచ్చన్న గౌడ్, మునిగాల స్వామి గౌడ్, చింతల కోట మల్లేష్ గౌడ్ మరియు గౌడ్ యూత్ సభ్యులు హాజరై ఘనంగా పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, యువత, వృద్ధులు కూ లా ఈ ఘటనా క్రమంలో పాల్గొని, దేశభక్తి భావం, సంఘ సంబంధాలు, సాంప్రదాయ శ్రద్ధలు స్పష్టంగా అనుభూతికి వచ్చాయి.

## తహసిల్దార్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**కొనరావుపేట: ఆగస్టు.15(ప్రజాజ్యోతి)**



కొనరావుపేట మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వరలక్ష్మి జాతీయ జెండాను ఎగురవేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు అలాగే భవిష్యత్తు తరాలకు మంచి అభివృద్ధిని సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## నిజాం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కోరుట్ల ఆగస్ట్ 15 ప్రజాజ్యోతి ప్రతినిధి**



కోరుట్ల పట్టణంలో నిజాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79,వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం యూత్ సభ్యులు, యూత్ అధ్యక్షులు అతిఫ్ అస్లాం జాతీయ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతిఫ్ అస్లాం మాట్లాడుతూ ఎందరో త్యాగదనుల బలిదానం వల్లనే మనకు ఈ స్వాతంత్రం సిద్ధించిందని, కావున ప్రతి ఒక్కరు ఆ త్యాగధనుల అడుగుజాడల్లో నడిచి దేశానికి సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ సలీమ్ ఫారోకీ, మిట్టపల్లి రమణ,యూత్ సభ్యులు సుజాయిత్ అలీ, రియాజ్, ఇమ్రాన్, ఇర్ఫాన్, జుబైర్, ఖాలీద్, అబిద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ ఉత్తమ ఉద్యోగిగా బీర్ పూర్ లైన్మెన్ సతీష్

**బీర్‌పూర్, ఆగస్టు15, (ప్రజాజ్యోతి)**




79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖలో అందించిన సేవలకు గాను విద్యుత్ శాఖ ఉత్తమ ఉద్యోగిగా బీర్ పూర్ లైన్మెన్ సతీష్ నీ జగిత్యాల జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఇ బి.సుదర్శన్ చేతుల మీదుగా శుక్రవారం ప్రశంస పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, సహెూద్యోగులు లైన్మెన్ సతీష్ నీ అభినందించారు. ఇప్పటివరకు తను విద్యుత్ శాఖలో విధులు నిర్వర్తిస్తు పలు అవార్డ్స్ తీసుకున్నట్లు లైన్మెన్ సతీష్ తెలిపారు. బీర్ పూర్ లైన్మెన్ గా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంస పత్రం తీసుకోవడం పట్ల బీర్ పూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. విద్యుత్ సేవలలో ప్రజలకు ఎలాంటి అంతరాయం ఏర్పడిన తమ దృష్టికి తీసుకువచ్చి సమాచారం ఇవ్వాలని ఉన్నత అధికారుల సమక్షంలో సాధ్యమైనంత వరకు త్వరగా సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## తాటి చెట్టు పై జాతీయ జెండా ఆవిష్కరణ

**జగిత్యాల అర్బన్,ఆగస్ట్15,ప్రజాజ్యోతి**




జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గౌడ సంఘ సభ్యులు,గౌడ కులస్తులు కలిసి పెద్ద సైజ్ జెండాను తయారు చేపించి ఆ త్రివరణ పతాకాన్ని ఒక గౌడ కులస్తుడు తాటి చెట్టు ఎక్కి దానిని ఎగురవేసి దేశ భక్తిని చాటుకున్నాడు ఇలా ఏగరవేడాన్ని చూసి పలువురు ప్రశంసలు వ్యక్తం చేశారు

## జగిత్యాలలో కార్మిక రజా ఉల్లంఘన
## శ్రామిక అధికారి తన కర్తవ్యాన్ని చేస్తున్నాడా?

### ఆగష్టు 15 జాతీయ సెలవు ఉన్నట్టా? లేనట్టా?

**జగిత్యాల, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలో చోటుచేసుకున్న సంఘటనలు చట్టపరంగా, సమాజపరంగా పెద్ద ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయి.జగిత్యాల వాణిజ్య సంఘం స్వాతంత్ర్య దినోత్సవాన్ని కార్మిక జాతీయ సెలవు దినంగా ప్రకటించినప్పటికీ, నగరంలోని వ్యాపారులు షాపులు తెరిచి వ్యాపారం కొనసాగించడం, కార్మికుల హక్కులను ఉల్లంఘించడం సాక్ష్యంగా ఉంది. ఈ సందర్భంలో, జగిత్యాల జిల్లా శ్రామిక అధికారి అతని సిబ్బంది తమను సెలవు రోజుగా భావించి, కర్తవ్యం నిర్వర్తించకపోవడం, సమాజంలో చట్టపరంగా పెద్ద ప్రశ్నను రేకెత్తిస్తోంది.చట్టాల ప్రకారం, ముఖ్యంగా షాప్స్ అండ్ ఈస్టాబ్లిష్మెంట్స్ చట్టం 1948 (బిఎస్ఎస్ ప్రకారం) ఇండస్ట్రియల్ రిలేషన్స్ చట్టం ప్రకారం, ఉద్యోగులు సెలవు రోజున విశ్రాంతి పొందే హక్కులు కలిగి ఉంటారు.షాపులు సెలవు రోజున తెరిచితే, సెక్షన్ 26 ప్రకారం ఐదు వేల రూపాయల వరకు జరిమానా విధించవచ్చు, సెక్షన్ 23 ప్రకారం పునరావృత ఉల్లంఘనలపై లైసెన్స్ సస్పెండ్ లేదా రద్దు చర్యలు తీసుకోవచ్చు.శ్రామిక అధికారులు ఫిర్యాదులను సమీక్షించడం, హెచ్చరికలు జారీ చేయడం, ఫీల్డ్ పరిశీలనలు నిర్వహించడం, రజా ఉల్లంఘనలను గుర్తించి తగిన చర్యలు చేపట్టడం బాధ్యతగా ఉంటుంది. జగిత్యాలలో షాపులు తెరిచిన వ్యాపారులు కార్మిక రజా ఉల్లంఘనలో నేరుగా పాల్పడ్డారు, అయితే శ్రామిక అధికారి అతని సిబ్బంది ఫీల్డ్ లో లేని పరిస్థితి వారి బాధ్యతపై పెద్ద ప్రశ్నను ఏర్పరిచింది.భవిష్యత్తులో, శ్రామిక అధికారులు పూర్తి ఫీల్డ్ విచారణలు, హెచ్చరికలు, జరిమానాల విధానం వంటి చర్యలతో కార్మికుల హక్కులను కాపాడాలని, చట్టపరమైన సమర్థత సమాజ పట్ల నమ్మకాన్ని నిలుపుకోవాలని ఈ ఘటన స్పష్టంగా సూచిస్తుంది.ఈ నేపథ్యంలో, జగిత్యాల లో వ్యాపారులు షాపులు తెరిచిన సందర్భం "శ్రామిక అధికారి తన కర్తవ్యాన్ని చేస్తున్నాడా?" అనే ప్రశ్నను సమాజానికి, చట్టపరంగా ఆలోచన అవసరాన్ని చూపిస్తోంది.రజా రోజుల్లో ప్రతి షాపు, వ్యాపార కేంద్రం ఫీల్డ్ లో తగిన పరిశీలన తప్పనిసరి.షాపులు తెరిచి ఉంచే వ్యాపారులకు జరిమానాలు, లైసెన్స్ సస్పెండ్ వంటి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా చట్టపరమైన శిక్షణ ఇవ్వాలి.శ్రామిక అధికారులు సిబ్బంది ఈ రోజుల్లో పూర్తి ఫీల్డ్ విచారణలు,హెచ్చరికలు చట్టపరమైన చర్యలు చేపట్టాలి, తద్వారా కార్మికుల హక్కులు కాపాడబడి, సమాజంలో చట్ట పట్ల నమ్మకాన్ని పెంచవచ్చు.స్వాతంత్ర్య దినోత్సవం, జాతీయ పండుగలు, కార్మిక రజా రోజులు ప్రతీ ఉద్యోగి, కార్మికునికి విశ్రాంతి, కుటుంబ సమయాన్ని అందించే సందర్భాలు. జగిత్యాలలో షాపులు తెరిచిన పరిస్థితులు, "శ్రామిక అధికారి తన కర్తవ్యాన్ని చేస్తున్నాడా?" అనే ప్రశ్నను సమాజానికి, చట్టపరంగా ఆలోచన అవసరాన్ని చూపిస్తున్నాయి. భవిష్యత్తులో, శ్రామిక అధికారులు సిబ్బంది కర్తవ్యనిర్వహణ, పూర్తి ఫీల్డ్ పరిశీలనలు, హెచ్చరికలు, జరిమానాల విధానం వంటి చర్యలతో కార్మికుల హక్కులను నిర్దిష్టంగా రక్షించాలి, తద్వారా చట్టపరమైన సమర్థత, సమాజ పట్ల నమ్మకం నిలుస్తుంది.

## మైనార్టీ స్కూల్, కాలేజ్ లో విద్యార్థులకు మెడల్స్ ప్రదానం






**కోరుట్ల ఆగస్ట్ 15 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల పట్టణంలోని మైనార్టీ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో 79,వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మైనార్టీ స్కూల్ అండ్ కాలేజ్ ప్రిన్సిపల్ జి.శంకర్ ఆధ్వర్యంలో కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి రిజ్వన్ పాషా, యండి.హాఫిజ్, ముజహీద్ ల చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు ఫస్ట్, సెకండ్ మెడల్ బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కోరుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి రిజ్వన్ పాషా మాట్లాడుతూ 15 ఆగస్టు రోజున హిందుస్థాన్ లో హిందూ, ముస్లిం, సిక్, క్రైస్తవులకు ప్రతి మతానికి, కులానికి ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు. మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలం అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిపలు పెంపొందేలా చేయడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి శంకర్, స్కూల్ కోఆర్డినేటర్ నరేష్, ఇంగ్లీష్ టీచింగ్ బోధకులు ఖాజా మోహినిద్దీన్, ఆర్ట్ బోధకులు హమీద్, అభిద్, పిఈటి రాజేష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు సలాం, నవీద్, నజీబ్, ఖారీ, షాహిద్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు






**కోరుట్ల ఆగస్టు 15 ప్రజాజ్యోతి ప్రతినిధి**

79,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కోరుట్ల పట్టణంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మా ప్రెస్ క్లబ్ ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేసి, స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో అధ్యక్షులు అన్వర్ సిద్దికి, లక్ష్మీరాజం లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్దికి మాట్లాడుతూ ఈ 15 ఆగస్టు రోజున హిందుస్థాన్ లో హిందూ, ముస్లిం, సిక్, క్రైస్తవులకు ప్రతి మతనికి ప్రతి కులానికి ప్రతి భారతీయ పౌరుడికి చాలా ముఖ్యమైన రోజు అని అన్నారు. మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా ఉన్నామంటే ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ప్రతిఫలం అందుకే వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ మనము స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవాలని, ప్రపం చవ్యాప్తంగా మన దేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందేలా చేయడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పాత్రికేయులు పెడిమల్ల రాజు, మిర్జా ముక్రం బైగ్, ఎండి యూసుఫ్ అలీ,ఖలీల్ పాషా, ఎండీ సుజాయిత్ అలీ,ఎండీ బషీర్, అదనాన్, వాజీద్,అజర్, జమిల్, తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి ఆలయంలో దుర్గా మాత అమ్మవారికి అభిషేకం





**కోరుట్ల టౌన్, ఆగస్ట్ 15 ప్రజాజ్యోతి ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఝాన్సీ రోడ్ త్రిశక్తి మాత ఆలయంలో గణేశ నవదుర్గా మండలి ఆధ్వర్యంలో శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష ద్రవ్యాలతో అభిషేకం, చండీ హోమం, అనంతరం శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్ మాట్లాడుతూ శ్రావణమాసం మహిళలకు అతి పవిత్రమైన మాసంగా పిలవబడుతుందని, అందులో భాగంగానే శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా ఆలయంలో లలిత సహస్రనామ పారాయణం నిర్వహించి, అనంతరం శివపార్వతుల కళ్యాణం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి శ్రావణమాసంలో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి నోములను నోచుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన అన్నారు.దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసం. లక్ష్మీదేవి ఎంతో ఇష్టమైన ఈ మాసంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల దీర్ఘ సుమంగళి ప్రాప్తంతో పాటు అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని పెద్దల ఉవాచ. తిథిలతో కూడా సంబంధం లేకుండా అష్టమి, నవమి, అమావాస్య రోజుల్లో కూడా పూజలు, పండుగలు చేసే మాసం ఈ శ్రావణమాసం మాత్రమే.అందుకే దీన్ని అత్యంత శుభప్రదమైన మాసంగా భావిస్తారు.ఈ శ్రావణమాసంలో శివకేశవులను నిష్టతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారని ఆయన అన్నారు. శ్రావణ సోమవారం, శ్రావణ మంగళవారం, శ్రావణ శుక్రవారం, శ్రావణ శనివారం ఇలా ఈ మాసంలో ప్రతిరోజు విశిష్టతతో కూడుకున్నదే. ఈ మాసంలో చేసే పూజలు విశేషమైన ఫలితాలు ఇస్తాయని భక్తుల నమ్మకం.ఈ శ్రావణమాసంలోనే వ్రతాలు, నోములు, ఉపవాసాలు పూజలు ఆచరిస్తారు.అందుకే ఈ మాసాన్ని ఆధ్యాత్మిక మాసం అని కూడా అంటారని కటుకం గణేష్ వివరించారు. అంతేకాకుండా శ్రావణమాసం మహిళలకు ఎంతో ప్రీతికరమైన పవిత్రమైన మాసం.ఎందుకంటే మహిళలు చేసే వ్రతాలు ఈ నెలలో ఎక్కువగా ఉంటాయి. అందుకే ఈ నెలను వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసమని పెద్దలు చెబుతారని కటుకం గణేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి అధ్యక్షులు కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అదువాల ప్రభాకర్, గజ్జల శంకర్, గాజుల రమేష్, చింతకింది సత్యనారాయణ, ముల్క గంగాధర్ కార్తీక్, అర్చకులు శివ, అధిక సంఖ్యలో మహిళా భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత

## ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాలను అందజేసిన ఎస్పి



**జగిత్యాల,ఆగస్టు 15, (ప్రజాజ్యోతి)**
విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే పోలీస్ అధికారులకు దానంతటదే గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.పోలీస్ శాఖలో విశేషమైన సేవలందించినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అత్యంత ప్రతిషాత్మకమైన పోలీస్ పతకాలకు జిల్లా నుండి ఎంపిక అయిన 25 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది కి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పతకాలు అందజేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధుల్లో మరింత ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ తోటి సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తూ విధులు నిర్వహించాలని సూచించారు.

**పతకాలు అందుకున్న అధికారులు.**

సేవా పథకం

1.బి.రాములు, హెసీ -136 ,సారంగాపూర్ పీస్2.ఈ.ఉపేందర్ రాజు,హెసీ -679, డి ఎస్ బి జగిత్యాల3.అహ్మద్ మొయినుద్దీన్, హెసీ -3361, సారంగాపూర్4 .ఎండీ.నసీముద్దీన్, ఏఆర్ హెసీ -2880,డిఏఆర్ జగిత్యాల5 .ఏ. శంకరయ్య, హెసీ -2367, డి ఎస్ బి - జగిత్యాల6.సయ్యద్ తాకయుద్దీన్, ఏఆర్ ఎస్ఐ -2732, డి ఏఆర్ జగిత్యాల7.వై.పోచయ్య, ఏఆర్ హెసీ-2718,డి ఏఆర్ జగిత్యాల8.బి.మోహనలాల్, ఏఆర్ హెసీ-2817,డి ఏఆర్ జగిత్యాల9.ఎండీ.జమీల్ అహ్మద్, ఏఎస్ఐ -771, మెట్టుపల్లి పీస్10.జీ. నర్సింహా రెడ్డి, ఏఎస్ఐ -1929, మెట్టుపల్లి పీస్11.స్.బిక్షపతి ,ఏఎస్ఐ -1915, కథలాపూర్ పీస్12.ఎం. సత్తయ్య ఏఎస్ఐ -2249 కోరుట్ల పీస్13.స్.శ్రీనివాస్, ఏఆర్ ఎస్ఐ -7398, డి ఏఆర్ జగిత్యాల14.యం.మల్లారెడ్డి, హెసీ - 1996, మల్యాల పీస్15.ఏ.నీలా నాయక్ ,హెసీ -2380, కథలాపూర్ పీస్16.డి.శ్రీనివాస్, హెసీ -412 ,కథలాపూర్ పీస్ 17.జీ.రవి ,హెసీ -2350, మల్యాల పీస్18.ఎండీ.ఇలియాస్ అహ్మద్, హెసీ -1702, మేడిపల్లి పీస్19.ఎస్.నాగన్న, ఏఆర్హెసీ -2815, డిఏఆర్ జగిత్యాల20.జీ.మల్ల రెడ్డి, ఏఆర్ హెసీ - 306, డి ఏఆర్ జగిత్యాల21. కె.రాజమౌళి,హెసీ -359 ,గొల్లపల్లి పీస్22. 22.స్. తనోభా, హెసీ -2325, ఇబ్రహీంపట్నం23.బి.ప్రకాష్, హెసీ -2470, మెట్టుపల్లి పీస్ఉత్తమ సేవా పథకం1.యం. రామస్వామి,ఏఆర్ ఎస్ఐ -7267,డిఏఆర్,జగిత్యాల 2.ఏ శ్రీనివాస్, హెసీ -2207, మేడిపల్లి పీస్

## విధుల్లో ప్రతిభ సమాజానికి స్ఫూర్తి

**జగిత్యాల టౌన్, ఆగస్టు 15 (ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విద్యుత్ ప్రగతి భవన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఉదయం ఘన ంగా నిర్వహించారు. జాతీయ పతాకా విష్కరణ అనంతరం దేశభక్తి గీతాలు, స్ఫూర్తిదాయక ప్రసంగాలతో వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఈ సందర్భంలో విధుల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన 130 మంది ఉద్యోగులను ప్రత్యేకంగా సత్కరించారు.సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. సుదర్శనం చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి గౌరవించడం ద్వారా, కృషికి లభించే గుర్తింపుని ప్రతిబింబించారు.ఆయన మాట్లాడుతూ, విధి నిర్వర్తనలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా తగిన గుర్తింపు వస్తుందని, ఆ గుర్తింపే మరింత కృషి చేసేందుకు ప్రేరణగా మారు తుందని అన్నారు. ప్రతిభతో పాటు నిబద్ధత, నిజాయితీతో పని చేసే ఉద్యో గులు సంస్థకు మాత్రమే కాకుండా సమాజానికీ ఆదర్శప్రాయులు అవుతా రని ఆయన స్పష్టం చేశారు.ఉద్యోగులు తమ పనిని కేవలం వృత్తిగా కాకుండా సేవగా భావించి నిర్వర్తిస్తే, అది సమాజ ప్రగతికి దోహదం చేస్తుందని సుదర్శనం సూచించారు. ప్రశంసా పత్రం ఒక గుర్తింపే కాకుండా, భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పనితీరును ప్రోత్సహించే ప్రేరణా పత్రం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంద ర్భంగా సత్కారం పొందిన ఉద్యోగులు, తాము సంస్థకు ఇచ్చిన సేవకు లభించిన ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని భావో ద్వేగంగా తెలియజేశారు.స్వాతంత్ర్య దినోత్సవం వంటి చారిత్రాత్మక సంద ర్భంలో, సేవా భావంతో కృషి చేసిన వారిని గౌరవించడం ద్వారా, సమాజంలో శ్రద్ధ, శ్రమ, సత్యనిష్ఠలకు విలువనిచ్చే సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. ఇది మరెందరో ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# ఇందిరా భవన్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆపరేషన్ సింధూర్ కేవలం పహేల్గాం మట్టుపెట్టే వరకే**

**పరిమితం కాకుండా పాకిస్తాన్ మళ్లీ భారతదేశం**

**వైపు కన్నెత్తి చూడకుండా మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి**




**జగిత్యాల టౌన్, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి)**
జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు ఎస్సీ ఎస్టి మైనార్టీ వికలాంగుల శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు దేశ స్వాతంత్రం కొరకు ఎందరో మహానుభావులు వారి ప్రాణాలు త్యాగం చేసి సాధించుకున్నటువంటి యొక్క భారతావని ఇంత పటిష్టంగా సమగ్రతగా ప్రపంచ దేశాల కల్లా అగ్రదేశంగా ముందుకు వెళుతుంది అంటే దానికి భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగమే అని చెప్పక తప్పదు.ఈనాటికి ప్రపంచ దేశాలలో ప్రజా స్వామ్యుత పరంగా కానీ రాజ్యాంగ పరంగా కానీ భారత దేశం అగ్రగామిగా నిలుస్తున్నందుకు యావత్ భారత సమాజాన్ని అభినందించక తప్పదు.భారతదేశంపై పొరుగు దేశాలు ఎన్ని కుట్రలు పన్నిన కానీ భారతదేశ సమగ్రంగా నిలబడడంతో పాటు రాజకీయాలకు అతీతంగా పహేల్గాం ఉగ్రవాద దాడి సందర్భంగా ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ రాజకీయాలకు అతీతంగా భారత ప్రభుత్వం చేపట్టేటువంటి ప్రతి సైనిక చర్యను సమర్థించే విధంగా ఆపరేషన్ సింధూర్ పాకిస్తాన్ ఉగ్రవాదులను అనిచివేయబడే విధంగా ముందుకు పోవడానికి ఆత్మస్థైర్యాన్ని నింపడం లోపల ముందు నిలిచినందుకు రాహుల్ గాంధీని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.ఆనాడు ఇందిరా గాంధీ ఇటువంటి పరిస్థితులలో పాకిస్తాన్ మళ్లీ తిరిగి తల ఎత్తకుండా రెండు ముక్కలుగా చేయడం బంగ్లాదేశ్ ను ఏర్పాటు చేయడంతో పాటు ఈ రోజుకు భారతదేశం ప్రతిష్టకంగా ఉంది.ఆపరేషన్ సింధూర్ కేవలం పహేల్గాం మట్టుపెట్టే వరకే పరిమితం కాకుండా పాకిస్తాన్ మళ్లీ భారతదేశం వైపు కన్నెత్తి చూడకుండా అనిచి వేయాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపై ఉన్నది ఆ దిశగా ఆపరేషన్ సింధూర్ కొనసాగింపు చెయ్యాలని ఉగ్రవాదం అనేది ఈ ప్రజాస్వామ్యానికి తీరని ముప్పు ఉగ్రవాదాన్ని అణచివేయడం కొరకు మనం అందరం సంసిద్ధంగా ఉండాలి.భారతదేశ సౌర భౌమాధికారాన్ని కొనసాగింపు చేయడం లోపల ఏ ఇతర దేశస్తుల జోక్యాన్ని మనం సహించేది లేదు.ఎంత అగ్ర దేశం అయిన భారత సౌర భౌమాధికారాన్ని మించింది మనకి ఏమీ లేదు ఆ దిశగా భారత ప్రభుత్వం ముందుకు పోవాలి.దేశ సమగ్రతతో పాటుగా సామాజిక న్యాయం కూడా ప్రధానం సామాజిక న్యాయం కల్పన లో భాగంగా ఫెడరల్ సిస్టంలో భాగంగా రాష్ట్రాలకు ఉండేటువంటి స్వయం ప్రతిపత్తి రాష్ట్రాలలో ఉండేటువంటి సామాజిక వెనుకబాటు తనాన్ని రూపుమాపే విధంగా వారికి ప్రభుత్వ పరంగా ప్రోత్సాహం అందింపచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి చర్యల అమలుకు భారత ప్రభుత్వం సహకరించాల్సిన ఆవిష్యకత ఉంది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ పరంగా దళితులకు గిరిజనులకు జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ ఫలాలు కల్పింప చేయడం జరుగుతుందో సామాజిక వెనుకబాటు తనానికి వెనకబడ్డ వర్గాలకు కూడా రాజ్యాధికారం కల్పనలలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పింపచేయాలని సంకల్పం విధంగా ఉద్యోగాలలో కూడా సామాజిక వెనుకబాటు తనానికి గురవుతున్నటువంటి ఓబిసి 42% రిజర్వేషన్ కల్పనకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయాన్ని భారత ప్రభుత్వం గౌరవించి అనుమతుల మంజూరి చేయాలని 9 వ షెడ్యూల్ లో చేర్చి రాజ్యాంగపరంగా రక్షణ కల్పించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ. జగిత్యాల జిల్లా కేంద్రం తెలంగాణ రాష్ట్రంలోనే ఆగ్రగామి నిలిచేవిదంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ముఖ్యంగా మన ప్రాంత వాస్తవ్యులు మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శాసన సభ్యులుగా ఎంపిక కావడంతోనే ఈ ప్రాంత సమగ్రత అభివృద్ధి కొరకు పాటుపడడం తెలంగాణ ప్రభుత్వం వారికి మంత్రిగా కూడా బాధ్యతలు అప్పజెప్పడం హర్షించదగ్గ విషయం.వారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా రాష్ట్రంలో వారు నిర్వహిస్తున్న శాఖ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల ఈ నాలుగు శాఖలు ప్రధానం అయినటువంటివి సమాజంలో అత్యధికంగా ప్రభుత్వ సంక్షేమాలకు అర్హత ఎవరు కలిగి ఉంటారు అంటే దళితులు గిరిజనులు వికలాంగులు మైనార్టీ అల్ప సంఖ్య వర్గాలు అని చెప్పక తప్పదు.అభివృద్ధిలో పాటుపడే అవకాశం తెలంగాణ ప్రభుత్వం మన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్ కి కల్పింప చేయడం మనందరికీ గౌరవ కారణంగా భావిస్తున్న వారు రాబోయేటువంటి మూడు సంవత్సరాలు కాలంలో జగిత్యాల జిల్లాను అభివృద్ధి పదంలో సంక్షేమ కార్యక్రమాల అమలులో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపే విధంగా వారు ముందుకు సాగాలని హృదయపూర్వకంగా ఆ భగవంతున్ని కోరుతున్నాను అని అన్నారు.

# మెడికల్ షాప్ ప్రజా ఆరోగ్య భద్రతకు ఆధార స్థంభం

**జి. కోటేశ్వరరావు జాతీయ అధ్యక్షులు**

**డ్రగ్స్ కంట్రోల్ ఆఫీసర్స్ ఇండియా వెల్ఫేర్ అసోసియేషన్**



గొల్లపల్లి, 2025,ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) దేశం స్వాతంత్య్రం సాధించి 79 సంవత్సరాలు పూర్తయిన ఈ పావన స్వాతంత్య్ర దినోత్సవ వేళ, ప్రతి పౌరుడు తన ఆరోగ్యాన్ని, సమాజ ఆరోగ్యాన్ని కాపాడుకునే బాధ్యతను గుర్తించుకోవాలి. స్వాతంత్య్రం అంటే కేవలం రాజకీయ స్వేచ్ఛ మాత్రమే కాదు, ఆరోగ్య భద్రతలోనూ చట్టపరమైన క్రమశిక్షణ, సరైన అవగాహన అవసరం. ఈ సందర్భంలో ప్రజలకు 79వ స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి ఒక్కరు స్వయంగా మందులు తీసుకోవడం సురక్షితం కాదని, ఎల్లప్పుడూ డాక్టర్ లేదా ఫార్మాసిస్టుల సూచనలతోనే మందులు వాడాలని ప్రత్యేకంగా సూచించాలి.ప్రజల ఆరోగ్య పరిరక్షణలో మెడికల్ షాపులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇవి కేవలం వ్యాపార కేంద్రాలు మాత్రమే కాకుండా, సమాజానికి అత్యవసరమైన ఔషధాలను అందించే ప్రథమ స్తంభాలుగా నిలుస్తున్నాయి. ప్రతి గ్రామం, పట్టణంలో వీటి సక్రమ నిర్వహణ, చట్టబద్ధత, నాణ్యత నియంత్రణలు కచ్చితంగా అమలులో ఉండటం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యవసరం. అందుకే మెడికల్ షాప్ స్థాపన నుంచి లైసెన్స్, నిబంధనలు, ఉల్లంఘనలు, శిక్షల వరకు ప్రభుత్వం నిర్దిష్ట నియమాలు అమలు చేస్తోంది.మెడికల్ షాప్ ప్రారంభించాల నుకునే వ్యక్తి, అర్హత కలిగిన ఫార్మాసిస్టు కావాలి. అంటే ఫార్మసీ డిప్లొమా లేదా బ్యాచిలర్ ఇన్ ఫార్మసీ చదివి, ఫార్మసీ కౌన్సిల్‌లో నమోదు అయి ఉండాలి. ఫార్మాసిస్టు లేకుండా షాప్ నడపడం చట్ట విరుద్ధం. షాప్ కనీసం పది చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉండాలి. గాలి ప్రసరణ, తగిన లైట్, ఫ్రిజ్, మందుల నిల్వ సౌకర్యాలు తప్పనిసరి. లైసెన్స్ పొందడానికి రాష్ట్ర డ్రగ్ కంట్రోల్ అధికార వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. ఫార్మాసిస్టు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, యజమాని ఆధార్, పాన్, షాప్ యజమాన్య/అద్దె పత్రం, ఫ్రిజ్ మరియు నిల్వ వివరాలు సమర్పించాలి. లైసెన్స్ మంజూరైన తరువాత మాత్రమే ఔషధ విక్రయం ప్రారంభించాలి.ఔషధ విక్రయం రెండు విభాగాలుగా ఉంటుంది. ఒకటి ప్రిస్క్రిప్షన్ ఆధారిత ఔషధాలు వీటిలో షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎక్స్ కేటగిరీ మందులు ఉంటాయి. రెండవది ఓవర్ ది కౌంటర్ అంటే ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించే సాధారణ మందులు. షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎక్స్ మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం నిషేధం. ఉల్లంఘనలకు భారీ శిక్షలు ఉంటాయి. ఉదాహరణకు ప్రిస్క్రిప్షన్ లేకుండా షెడ్యూల్ హెచ్/ఎక్స్ మందులు విక్రయిస్తే లైసెన్స్ రద్దు, జరిమానా, ఆరు నెలల నుండి రెండు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తారు. ఫార్మాసిస్టు లేకుండా షాప్ నడపడం జరిమానా, లైసెన్స్ రద్దుకు దారితీస్తుంది. గడువు ముగిసిన మందులు విక్రయిస్తే రెండు సంవత్సరాల జైలు, జరిమానా తప్పదు. నకిలీ లేదా చట్టవిరుద్ధమైన మందులు విక్రయిస్తే కేసు నమోదు చేసి, లైసెన్స్ రద్దు, జైలు శిక్ష విధిస్తారు.స్టాక్ నిర్వహణలో ప్రతి మందుకు సంబంధించిన బిల్, బ్యాచ్ నంబర్, తయారీ, గడువు తేదీ నమోదు చేయడం తప్పనిసరి. గడువు ముగిసిన మందులను వేరు చేసి, అధికారుల అనుమతితోనే నిర్మూలించాలి. ఫ్రిజ్ అవసరమయ్యే మందులు సరైన ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి. షాప్ ఎల్లప్పుడూ శుభ్రంగా, గాలి ప్రసరణతో, విద్యుత్ సౌకర్యాలతో ఉండాలి.డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఫార్మాసిస్టు అర్హతలు, స్టాక్, ప్రిస్క్రిప్షన్, గడువు ముగిసిన మందులు పరిశీలించి, ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటారు. సివిల్ పోలీస్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సూచన మేరకు కేసులు నమోదు చేయడం, షాప్ మూసివేయడం వంటి చర్యలకు సహకరిస్తారు. ఈ సమస్తం భారత చట్టాల ప్రకారం, ముఖ్యంగా 1940 డ్రగ్స్ %d% కాస్మెటిక్స్ చట్టం సెక్షన్ 18, 27 మరియు ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నియమావళి కింద అమలవుతుంది.ఈ 79వ స్వాతంత్య్ర దినోత్సవ సందర్భంగా, ప్రతి పౌరుడు స్వీయ ఔషధ వినియోగపు అలవాట్లు మానుకొని, ఎల్లప్పుడూ డాక్టర్ లేదా ఫార్మాసిస్టుల సలహాతోనే మందులు వాడడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ప్రతి ఫార్మసీ యజమాని లైసెన్స్, ఫార్మాసిస్టు అర్హతలు, ప్రిస్క్రిప్షన్ నిబంధనలు, స్టాక్ భద్రత, అధికారులు నిర్దేశించిన మార్గదర్శకాలు కచ్చితంగా పాటించడం ద్వారా సమాజానికి విశ్వసనీయ ఆరోగ్య భాగస్వామిగా నిలుస్తుంది.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**దేశ సేవకు పునరంకితం కావాలి- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.**





జగిత్యాల టౌన్, ఆగస్టు 15,(ప్రజాజ్యోతి) జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం రోజు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎస్పీ స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుంటూ జాతీయ జెండావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరికీ, అధికారులకు, సిబ్బందికి ముందుగా 79 వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ప్రతీ ఒక్కరూ దేశసేవకు పునరంకితం కావాలన్నారు. స్వాతంత్ర పోరాటాన్ని గుర్తు చేసుకోవడం, భారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం మనందరి బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలన్నారు. ఎందరో మహానుభావులు త్యాగఫలమే ఈరోజు మనందరం స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు. మహానుభావుల త్యాగాలను నిరంతరం స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్, డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పనితీరు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు, పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ క్రైమ్, షీ టీమ్స్, ఫింగర్ ప్రింట్, కమ్యూనికేషన్, బాంబ్ డిస్పోసల్ టీమ్, ఆయుధాల గ్యాలరీ, డాగ్ స్క్వాడ్ , మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటుచేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది.

# భారత దేశం విశాలమైనది భారతీయుల మనస్సులు సువిశాలమైనవి

**బి.మల్లికార్జున దీక్షిత్ సైకాలజిస్ట్ జి**

జగిత్యాల అర్బన్,ఆగస్ట్ 15, ప్రజాజ్యోతి ఒక చెట్టుకు ఎన్నో కొమ్మలున్నట్లుగా భారత దేశంలో వివిధ మతాల వాళ్లు వారి వారిభాషలు మాట్లాడుకుంటూ వారి సంప్రదాయాలను ఆచార వ్యవహారాలను పాటిస్తూ సంతోషంగా వుంటున్నారు హిందువులు కోసం ఏర్పడిన రాష్ట్రం కాబట్టి వారి ఆచార వ్యవహారాల్లోను మతపరమైన విషయాల్లో ను ఎవరు జోక్యం కలిగించినా వారిని తగిన విధంగా శిక్షించాలి భారతీయులు అత్యంత పవిత్రంగా పూజించే గోమాతను ప్రతీ భారతీయుడు గౌరవించాలి అంతేకాదు గోమాతకు ఎటువంటి ప్రాణ హాని తలబెట్టకూడదు అన్ని చట్టలాగే ఇది కూడా ఒక చట్టంగా భావించాలి భారతదేశం రెండుగా విడిపోయినప్పుడు ఇండియా ముస్లింలు లేని దేశం కావాలని పాకిస్తాన్ వాళ్లు కోరుకున్నారని నా కొచ్చిన ఇన్ఫర్మేషన్ పాకిస్తాన్ ఎలా ఒక ముస్లిం దేశమో అలాగే భారత దేశం హిందువుల దేశం ఇక్కడ వారికి పండుగలు దేవుళ్ళు ఎక్కువ. ప్రతి మాసం ఏదో దేవుడికి సంభవదించిన పూజలు కార్యక్రమాలుజరుగుతూనే వుంటాయి హిందూ యువత కూడా వయసులో వివాహాలు చేసుకుని పిల్లలను ఎక్కువగా కనిహిందూ జనాభా అభివృద్ధి కి దోహద కారులు కావాలి స్వతంత్రం వచ్చిన నాటికి నేటికీ కంపేర్ చేస్తే హిందూ జనాభా గణనీయంగా తగ్గుతూ వస్తోంది ఇది హిందువులకు ఏ మాత్రం శుభ పరిణామం కాదు ప్రభుత్వం బీదవారిని ఆదుకోవాలి వారికి పని కల్పించాలి వారికి పిల్లలు పుడితే భరోసా కల్పించాలి అప్పుడే హిందూ దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది ఎవరి దేశాన్ని వారు రక్షించు కోవడం ఆ దేశ ప్రజల కనీస బాధ్యత ప్రభుత్వం తెలివైన విద్యార్థులకు ఉన్నత చదువులు చదువు కునే అవకాశం వారికి దేశంలోనే ఉద్యోగాలు చేసే అవకాశం కల్పించి వారి సేవలతో దేశాభివృద్ధి జరిగేటట్లు చూడాలి అప్పుడే ఈ దేశ వనరులు పూర్తిగా వినియోగంలోకి వచ్చి దేశ సంపద పెరగడానికి సహాయపడుతుంది బి మల్లికార్జున దీక్షిత్ ఫ్యామిలీ కౌన్సిలర్ కౌన్సిలింగ్ సైకాలజిస్ట్

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి, చిల్వకొడూరులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




గొల్లపల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి) 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో గొల్లపల్లి మరియు చిల్వకొడూరులో దేశభక్తి ఉత్సాహంతో ఘనంగా జరిగాయి. గొల్లపల్లి ప్రస్తుత కార్యాలయంలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి. వరుణ్ కుమార్ గౌరవప్రదంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగస్ఫూర్తి, వారి ఆత్మనిబద్ధత, ధైర్యసాహసాలను స్మరించి, ప్రతి పౌరుడు దేశాభివృద్ధిలో తన వంతు పాత్రను నిజాయితీతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.చిల్వకొడూరులో అసిస్టెంట్ ఇంజనీర్ కె. రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ జరగగా, స్థానిక సిబ్బంది, గ్రామస్తులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశభక్తి గీతాలాపన, దేశాభిమానాన్ని రేకెత్తించే సాంస్కృతిక ప్రదర్శనలు, విద్యార్థుల దేశభక్తి ప్రసంగాలు అందరినీ అలరించాయి.రెండు ప్రాంతాల వేడుకల్లోనూ స్వాతంత్ర్య సమరయోధుల జ్ఞాపకార్థం మౌన ప్రణామం నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో ప్రజల్లో దేశ సేవా స్ఫూర్తిని పెంపొందిస్తూ, ఐకమత్యం, న్యాయం, సమానత్వం, సోదరభావం అనే రాజ్యాంగ మూల్యాలను కాపాడాలనే ప్రతిజ్ఞ చేయబడింది.

## గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



గొల్లపల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)
గొల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. స్థానిక ఉప స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎం. కృష్ణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం జాతీయ జెండా ఆవిష్కరణతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జాతీయ గీతం ఆలపనతో ఆ ప్రాంగణం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా ఎం. కృష్ణసాగర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనకు త్యాగం, తపన, పోరాటం ఫలితంగా లభించిందని, దాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని గుర్తు చేశారు. దేశ భద్రత, శాంతి, సుస్థిరత కోసం పోలీస్ వ్యవస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. యువతలో దేశభక్తి, సమాజ సేవా భావం పెంపొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లలు దేశభక్తి గీతాలు, ప్రసంగాలతో కార్యక్రమానికి ప్రత్యేక శోభ చేకూర్చారు. ముగింపులో స్వీట్లు పంచి ఆనందం పంచుకున్నారు. ఈ వేడుకల్లో దేశభక్తి పట్ల ప్రేరణ, ఐకమత్యం, క్రమశిక్షణ ముఖ్యమని అధికారులు పేర్కొంటూ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడం ద్వారా మాత్రమే సమాజం శాంతి, సుస్థిరతతో అభివృద్ధి సాధిస్తుందని నమ్మకాన్ని వ్యక్తం చేశారు.



## వాసవి హైస్కూల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కొడిమ్యాల,ఆగస్ట్ 15,(ప్రజాజ్యోతి):
మండలం నాచుపల్లి వాసవి హైస్కూల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర సమర యోధుల వేషధారణలో స్పెషల్ అట్రాక్షన్‌గా దర్శనమిచ్చారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొడ్ల సతీష్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మపురి తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ



ధర్మపురి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)
దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశభక్తి ఉత్సాహంతో జరిగాయి. ఈ క్రమంలో ధర్మపురి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఏ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. డిప్యూటీ తహసీల్దార్ జి. సుమన్, కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి గీతాలు ఆలపించారు. ఈ శుభ సందర్భంగా తహసీల్దార్ ఏ. శ్రీనివాస్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు లభించింది. మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎం. సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్‌ల చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించారు. విధి నిర్వాహణలో నిష్పాక్షికత, ప్రజా సేవలో కృషి కారణంగా ఈ గుర్తింపు లభించిందని ఆయన భావోద్వేగంగా తెలిపారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకలకు ఏర్పాట్లు

గొల్లపల్లి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)
గొల్లపల్లి పట్టణంలో 2025 ఆగస్ట్16 శనివారం రోజున జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఏర్పాట్లు హర్షోల్లాసాలతో చేస్తున్నారు పట్టణంలోని దేవాలయాలు, వీధులు, వాడలు అన్నీ భక్తి పరిమళంతో నిండిపోతూ, ఉత్సవ వాతావరణంలో మెరిసిపోతున్నాయి. ప్రత్యేక పూజలు, భజనలు, ఊరేగింపులు, సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, భక్తులు, స్వచ్ఛంద సేవకులు ముందుకు వచ్చి ఏర్పాట్లు చేసుకుంటున్నారు జన్మాష్టమివేడుకల గూర్చి వివరాల్లోకి వెళ్ళితేభగవాన్ శ్రీకృష్ణుడు ప్రేమ, కరుణ, ధైర్యం, జ్ఞానం, సమానత్వానికి ప్రతీకగా అవతరించిన ఈ పుణ్యదినాన, ఉపవాసం చేసి, రాత్రి పన్నెండు గంటలకు జన్మోత్సవాన్ని జరుపుకోవడం, కీర్తనలు పాడటం, పాలు, వెన్న, నెయ్యితో పూజలు చేయడం వలన పాపాలు తొలగి, పుణ్యం కలుగుతుందని పురాణాలు చెబుతున్నాయి. పట్టణంలోని ప్రధాన దేవాలయాలు విద్యుత్ దీపాలతో, పుష్పాలతో అద్భుతంగా అలంకరించబడ్డాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొనేందుకు ప్రత్యేకంగా కార్యక్రమాలు సిద్ధమయ్యాయి కృష్ణష్టమీ రోజున ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం భజనలు, సాయంత్రం ఊరేగింపులు నిర్వహించనున్నట్టుపట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు అనంతుల భూమయ్య తెలిపారు వైశ్య సంఘము అధ్యక్షుడు భూమయ్య మాట్లాడుతూ, "ప్రతీ ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా పట్టణ ప్రజలందరినీ కలుపుకొని, భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమిని జరుపుకొనున్నాము చిన్నా, పెద్దా అందరూ పాల్గొని పట్టణాన్ని ఉత్సవ వాతావరణంతో నింపాలి" అని అన్నారు. శాంతి భద్రతా ఏర్పాట్లలో స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం. కృష్ణసాగర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పహారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఊరేగింపు మార్గాలు దేవాలయాల పరిసరాలు, ఉత్సవ ప్రాంగణం వద్ద భద్రతా సిబ్బందిని మోహరించి ఏలంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారుప్రజలు శ్రీ కృష్ణష్టమి వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పాల్గొనివిజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ ఘనమగా వేడుకలు

### మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జాతీయ పతాక ఆవిష్కరణ

జగిత్యాల, ఆగస్టు 15 ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లా అభివృద్ధి నివేదికను ప్రజలముందు ఉంచి, ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై సమీక్షను వివరించారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. వేదికపై ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో మంత్రివర్యులు పర్యటించి, వివిధ శాఖల ప్రగతిని స్వయంగా పరిశీలించారు. ప్రజల కోసం అమలవుతున్న



సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై అధికారుల నుంచి వివరాలను పొందారు. వేడుకలలో భాగంగా చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులు దేశభక్తిని ప్రతిబింబించే పాటలు, నృత్యాలు ప్రదర్శించి జాతీయ స్ఫూర్తిని కలిగించారు. ముఖ్య అతిథులతో పాటు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ బి. ఎస్. లత, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ జెండా ఆవిష్కరణ

ధర్మపురి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)
జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణం ఈ రోజు దేశభక్తి ఉత్సాహంతో కదిలిపోయింది. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కోర్టు ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జాతీయ జెండాను గౌరవనీయ న్యాయమూర్తి శ్రీమతి వై. జానకి గారు ఆవిష్కరించి, జాతీయ గీతం నినదంతో ఆ ప్రాంగణాన్ని దేశభక్తి మురిపెంగా మార్చారు. ఈ సందర్భంగా ఎ.పి.పి బి. రాజేష్, ఎ.జి.పి ఇమ్మడి శ్రీనివాస్, ధర్మపురి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అలుక వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి మామిదాల శ్రీకాంత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ రెడ్డి,



అప్పల నిరంజన్, రౌతు రాజేష్, బందెల రమేష్, రామడుగు రాజేష్, గూడ జితేందర్ రెడ్డి, జాజాల రమేష్, సుంకే రాజు, కస్తూరి శరత్ కుమార్, కలమడుగు కీర్తి పాల్గొన్నారు. అలాగే పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు హాజరై, దేశభక్తి గీతాలు ఆలపిస్తూ కార్యక్రమానికి మరింత విశిష్టతను చేకూర్చారు. కార్యక్రమంలో పాల్గొన్న వారంతా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## అభయాంజనేయ స్వామి ఆలయంలో ఘనమగా వుంజల్ సేవ లలిత పారాయణం



జగిత్యాల రూరల్,ఆగస్ట్15,ప్రజాజ్యోతి

జగిత్యాలజిల్లా కేంద్రంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం 2025 ఆగస్ట్15న ఆలయంలో 22 వ రోజు ఘనంగా సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం హనుమాన్ చాలీసా పల్లకి సేవ ఊ%శీ%జల్ సేవ, ఘనంగా జరిపారు. అనంతరం విచ్చేసినటువంటి భక్తులకు నిర్వాహకులు అల్పాహారం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిఈ కార్యక్రమంను విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో తవు టు రామచంద్రం అలయ కమిటి భక్తులు తదితరులు పలుగొన్నారు

## గొల్లపెల్లిలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

**గొల్లపెల్లి, ఆగష్టు 15 (ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విశ్వహిందూ పరిషత్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ గొల్లపల్లి మండల అధ్యక్షులు కుంభార్ కార్ అరుణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధులని స్మరించుకుని, వారి బాటలో నడవాలని పాల్గొనేవారందరికీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గొ రక్షక్ జిల్లా అధ్యక్షులు ఆడెపు నరేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకటేష్, ప్రకాండ ప్రముఖ్ సాతల్ల లక్ష్మణ్, అంకం సతీష్, అవుల చందు అజయ్, మని చరణ్ తదితరులు పాల్గొని జాతీయ భావోద్వేగాన్ని పంచుకున్నారు. చివరగా పాల్గొనేవారికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో స్వీట్లు పంపిణీ చేయబడ్డాయి.

## సీఐ,ఎస్సై,ఎంపీడీవోలకు ఉత్తమ సేవా పురస్కారం

**చిట్యాల( ప్రజాజ్యోతి)ఆగస్టు15ః**

చిట్యాల సీఐ దగ్గు మల్లేష్ యాదవ్,ఎస్సై జి. శ్రావణ్ కుమార్,ఎంపీడీవో జయశ్రీ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పీ కిరణ్ కార్గే చేతుల మీదుగా వారు అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా చిట్యాల పరిధిలోని ప్రజలు అభినందించి,సేవలను ఇంకా ఇలాగే కొనసాగిస్తూ మరెన్నో అవార్డులు అందుకుంటూ,ఉన్నత పదవులు చేపట్టాలని అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు15ః**మండలంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇమామ్ బాబా,పోలీస్ స్టేషన్ లో సీఐ దగ్గు మల్లేష్ యాదవ్,మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, ప్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు కాట్రేవుల ఐలయ్య,చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం రవీందర్,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్,పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ లో డైరెక్టర్ చెన్న చందర్,ప్రభుత్వ ఆసుపత్రిలో ఇన్చార్జి సూపరింటెంట్ శ్రీకాంత్, వెలుగు బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీదేవి,మోడల్ పాఠశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ రమేష్, కాకతీయ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు రాజ్ మహమ్మద్,కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపాల్ సుమలత,వివిధ సంఘాల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు.

# అన్ని రంగాల్లో అభివృద్ధి..

- ప్రతి నియోజక వర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు
- రైతులకు ఎకరాకు 12 వేలు రైతు భరోసా - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం - ఆహార భద్రత పేదలకు సన్నబియ్యం
- రాష్ట్ర ఐటి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**కరీంనగర్, ఆగస్టు 15**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండాను అవిష్కరించిన అనంతరం మాట్లాడారు. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని, అందులో భాగంగానే జిల్లాలో కూడా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తున్నామన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిందన్నారు. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించామన్నారు. గత ఏడాది ఆగస్టు 15 రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టి రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం అందించని విధంగా చరిత్ర సృష్టించామన్నారు. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు వెంటాడుతున్నా. రైతుల విషయంలో రాజీ పడలేదన్నారు. తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి, దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించామన్నారు. 'ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించామన్నారు. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు సాయం చేశామన్నారు. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలోని 70,11,184 మంది రైతులకు సాయం అందించామన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1,2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించామన్నారు. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, ధాన్యం కొనుగోలు చేసిన48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ ఒక లక్ష 13 వేల కోట్ల రూపాయల ఖర్చు చేశామన్నారు. తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామన్నారు. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించామన్నారు. ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వవైభవం తీసుకు వచ్చామన్నారు. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచామన్నారు. 27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నూతన ఉస్మానియా ఆసుపత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యా ఆరోగ్య రంగంపై 16,521 కోట్ల రూపాయలు వ్యయం చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మీ పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించామన్నారు. యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, టీజీపీఎస్సీని సంస్కరించి. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామన్నారు. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చడంలో తెలంగాణ పాత్ర కీలకంగా ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నా మన్నారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికీ జీరో బిల్లులు జారీ చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి , జిల్లా సర్వతోముఖాభి.వృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న పార్లమెంటు సభ్యులకు, శాసనమండలి సభ్యులకు, శాసన సభ్యులకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, జర్నలిస్టులకు, జిల్లా ప్రజలకు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్అలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజి వాకడే, లక్ష్మీకిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంధాలయ ఛైర్మన్ సత్తు మల్లేశం, ఆర్‌డిఓ మహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

### పరేడ్‌గ్రౌండ్‌లో సాంస్కృతిక ప్రదర్శనలు

కరీంనగర్ అర్బన్/ కరీంనగర్ కల్చరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పలు దేశభక్తి గీతాలపై రీజినల్ స్పోర్ట్ స్కూల్-కరీంనగర్, జెడ్పి హెచ్ఎస్ మానకొండూరు-బాలురు, టీజి ఎస్‌డబ్ల్యు చింతకుంట, బాలికలు, పారమిత-కరీంనగర్ పాఠశాలల విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.

**సైన్ లాంగ్వేజ్ టీంతో నృత్యం చేసిన అధికారులు**

ఇటీవల బదిర, మూగ పాఠశాలల చిన్నారులచే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సైన్ లాంగ్వేజ్ టీం ఏర్పాటు చేసి వివిధ శాఖల అధికారులకు శిక్షణ ఇప్పించారు. ఈ క్రమంలో జనగణమన గీతంపై చిన్నారులతో కలసి కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు.

**టెన్త్, ఇంటర్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు**

గత యేడు 10వ, ఇంటర్ తరగతుల్లో ఉత్తమ మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులకు 10 వేల రూపాయల చొప్పున చెక్కుల రూపంలో ప్రోత్సాహక నగదు బహుమతులను మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. బహుమతులు అందుకున్న వారిలో 10వ తరగతికి చెందిన సిద్ధం నాగలక్ష్మి టీజిఎంఎస్-గంగాధర, మాచర్ల రిషిక టీజిఎంఎస్-మానకొండూర్, సురోజుల సాయి అక్షయ్ టీజిఎంఎస్-కరీంనగర్, దురిశేటి అక్షయ్-టీజీ ఎంఎస్-గంగాధర, ఇంటర్‌కు చెందిన జిహర్షిణి, ఎం కీర్తన-ప్రభుత్వ జూనియర్ కళాశాల కరీంనగర్, టి విష్ణువర్ధన్- ప్రభుత్వ జూనియర్ కళాశాల, చొప్పదండి, ఎండి రేహాన్‌అలీ-ప్రభుత్వ జూనియర్ కళాశాల-సైన్స్ వింగ్, కరీంనగర్ ఉన్నారు. ంత్రి శ్రీధర్‌బాబు మున్సిపల్ కార్పొరేషన్‌కు అందజేశారు.